విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 129 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/-





## ప్రభుత్వ ఉద్యోగులే

# డ్రగ్స్ సోల్జర్స్

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

- టీచర్లు, రెవెన్యూ అధికారులు సైనికులకు ఛాన్స్
- డాక్టర్లు, మెడికల్ సిబ్బంది, ఆశ, అంగన్ వాడిలతో కమిటీ
- సరికొత్త నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్
- ఇకపై డ్రెస్ పై ముక్కుమ్మడి పోరాటానికి శ్రీకారం



**హైదరాబాద్,** తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ నియంత్రణకు సోల్జర్స్‌ను, నియంత్రణ కమిటీలను

-మిగతా 3 లో



## వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్

- రూ.650 కోట్ల వ్యయంతో ఏర్పాటు
- యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ పొడిగింపు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,**
దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 90 శాతం రైల్వేలైన్ల విద్యుదీకరణ జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌తో రాష్ట్ర ఎంపీల సమావేశం అనంతరం రైల్ నిలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే స్టేషన్లను

-మిగతా 3 లో



## కాంగ్రెస్‌కు ఎటిఎంలా మూసీ సుందరీకరణ

- మూసీ బాధితులకు మద్దతుగా నేడు బిజెపి ధర్నా
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

**హైదరాబాద్,**
మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద స్కామ్ అని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మూసీని కాంగ్రెస్ నేతలు ఏటీఎంలా మార్చుకున్నారని విమర్శించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. కాంగ్రెస్ సర్కార్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దోపిడీ

-మిగతా 3 లో



## సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

- రూ.358 కోట్ల విడుదలకు సింగరేణికి భట్టి ఆదేశం
- గతం కన్నా 50 కోట్లు అదనమని వెల్లడి

**హైదరాబాద్,**
దీపావళి కానుకగా సింగరేణి కార్మికులకు బోనస్‌ను శుక్రవారమే చెల్లిస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ రూ.358 కోట్లను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌ను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై జరిగిన

-మిగతా 3 లో

## రైతుల కోసం జైలుకు


# వెళ్లడానికి సిద్ధమే



- ఒకటి రెండేళ్లు జైలులో ఉండడాని వెనకాడం
- కాంగ్రెస్ చీటింగ్‌పై అందరూ కలసికేసులు పెట్టాలి
- రైతుబంధు, రుణమాఫీ చేయనందుకు నిలదీయాలి
- ఆదిలాబాద్ సభలో పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపు

**ఆదిలాబాద్**
ఈ రాష్ట్ర ప్రజలు, రైతుల సంక్షేమం కోసం జైలుకు పోవడానికి కూడా రెడీగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైలుకు పోవడానికి రెడీ.. ప్రజలు, రైతుల కోసం ఒకట్రెండు ఏండ్లు జైల్లో ఉండేందుకు సిద్ధం. ఎవనీ అయ్యకు భయపడేది లేదు. తప్పకుండా కాంగ్రెస్‌ను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయి. అసలు చీటింగ్ కేసులు ఎవరి మీద పెట్టాలి.. తులం బంగారం

-మిగతా 3 లో



## ఎట్టకేలకు జానీ మాస్టర్‌కు బెయిల్

### షరతులతో కూడిన బెయిల్ మంజూరు

**హైదరాబాద్,**
లైంగిక వేధింపుల కేసులో నిందితుడిగా ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు బెయిల్ మంజూరైంది. తనని లైంగికంగా వేధించారన్న మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదు మేరకు ఆయనపై పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు

-మిగతా 3 లో



## రాహుల్ ఆలోచనలకు భిన్నంగా రాష్ట్ర కాంగ్రెస్


- ఫిరాయింపులను ప్రోత్సహించడం ఆశ్చర్యం
- ఫిరాయించిన వారికే ప్రత్యేక గుర్తింపు
- పోచారం శ్రీనివాసరెడ్డికి సలహాదారు పదవా
- ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన

**హైదరాబాద్,**
కేసీఆర్‌లాగే కాంగ్రెస్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని అంటూ ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు భిన్నంగా పార్టీ నడుస్తోందని

-మిగతా 3 లో

## కేంద్ర కేబినెట్ లో ఏపీకి వరాలు

- 57 కి.మీ.ల మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటు
- రూ.2,245 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం
- కేంద్ర కేబినేట్ ఆమోదించినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



**న్యూఢిల్లీ,**
ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అమరావతికి 57 కి.మీ.ల మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్టు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. రాజధాని నిర్మాణం జరుగనుండడంతో రైల్వే లైన్ మరింత దోహదపడనుంది రూ.2,245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపింది. హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై సహా దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో

-మిగతా 3 లో

# జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హెూదా పునరుద్ధరించండి

**– ప్రధానితో సీఎం ఒమర్ అబ్దుల్లా భేటీ**



**న్యూఢిల్లీ :** జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరించాలని జమ్మూ కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు. జమ్మూకాశ్మీర్ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఢిల్లీలో పర్యటించిన నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా గురువారం ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హౌదాను పునరుద్ధరించాలని సీఎం ఒమర్ అబుల్లా ప్రధానిని కోరారు. ఇటీవల రాష్ట్ర హెూదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ఇటీవల ఒమర్ మంత్రివర్గం తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. దానికి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం కూడా తెలిపారు. తాజా భేటీలో ఆ తీర్మానాన్ని ప్రధానికి అందించినట్లు సమాచారం. ప్రధాని మోడీని కలుసుకోవ డానికి ముందు కేంద్ర హౌంమంత్రి అమిత్ షాతో ఒమర్ భేటీ అయిన సంగతి తెలిసిందే. జమ్మూకాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హౌదా పునరుద్ధరణ అంశంపై వీరిద్దరూ చర్చించినట్లు తెలిసింది. ఈ పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించే యోచనలో కేంద్రం ఉందని, ఈ మేరకు హామీ లభించిందని కథనాలూ వెలువడ్డాయి. జమ్మూకాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్‌సీ–కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది.

## బాణాసంచా దుకానాలకు లైసెన్స్ తప్పనిసరి

**–జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి వెల్లడి**



**హైదరాబాద్,**
నగరంలో దీపావళి పండగకు బాణసంచా విక్రయించే దుకాణాదారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సూచించారు. రిటైల్ దుకాణాలకు రూ.11 వేలు, హోల్ సేల్ దుకాణాలకు రూ.66 వేలు లైసెన్స్ ఫీజు నిర్ణయించినట్లు కమిషనర్ ప్రకటించారు. బాణ సంచా దుకాణాలను ఫుట్‌పాత్‌లు, జనావాసాల మధ్య ఏర్పాటు చేయవద్దని సూచించారు. అదేవిధంగా స్టాల్స్‌కు ఏర్పాటు చేసే విద్యుత్‌కు సంబంధించి నాణ్యమైన పరికరాలు ఉపయోగించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే అందుకు దుకాణాల యజమానులే బాధ్యత వహించాలని కమిషనర్ తెలిపారు. కాలనీలు, బస్తీలకు దూరంగా మైదానాలు, పెద్ద హాల్స్‌లో తగిన్గ ÷ర్ సేఫ్టీతో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి స్టాల్ వద్ద చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారంతా నిర్ణీత ఫీజును చెల్లించి జీహెచ్ఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. తాత్కాలిక ట్రేడ్ ఐడెంటిఫికేషన్ నంబర్ కోసం సిటిజన్ సర్వీస్ సెంటర్, జీహెచ్ఎంసీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన ఉత్తర్వులు, న్యాయస్థానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని సూచించారు.కొన్ని టపాసుల అమ్మకాలపై నిషేధం ఉందని, వాటి అమ్మకాలకు అనుమతి లేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణాదారుల తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ రద్దు చేస్తామని హెచ్చరించారు.ద

## కాశ్మీర్‌లో రెచ్చిపోయిన ఉగ్రవాదులు

**కాల్పుల్లో ఒకరికి తీవ్ర గాయాలు**



**శ్రీనగర్,**
జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. పుల్వామాలోని స్థానికులపై ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. గురువారం ఉదయం జిల్లాలోని త్రాల్ ప్రాంతంలో జరిపిన కాల్పుల్లో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. బటాగుండ్ గ్రామంలో టెర్రరిస్టులు కాల్పులు జరపడంతో బిజ్నోర్‌కు చెందిన శు భమ్ కుమార్ చేతికి బుల్లెట్ గాయమైందని అధికారులు వెల్లడించారు. ఉగ్రవాదుల కోసం ఆర్మి అధికారులు గాలిస్తున్నారు. ఆదివారం ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఆరుగురు కార్మికులు, ఒక వైద్యుడు మరణించిన ఘటన తీవ్రకలకలం రేపింది. నాలుగురోజుల్లోనే మరోసారి దాడికి పాల్పడటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వారంరోజుల్లో ఉగ్రవాదులు మూడుసార్లు కాల్పులకు పాల్పడటం కలకలం రేపింది.

# పరస్పర భద్రత సూత్రం ఆధారంగా ఒప్పందం

**సరిహద్దుల్లో భారత్, చైనా ఒప్పందంపై రాజ్‌నాథ్**



**న్యూఢిల్లీ,**
వాస్తవాధీన రేఖ వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ భారత్– చైనాల మధ్య ఇటీవల కీలక గస్తీ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. ఈ సందర్భంగా చర్చలకు ఉండే శక్తి ప్రాముఖ్యతను వివరించారు. పరస్పర భద్రత సూత్రం ఆధారంగా ఇరుదేశాల మధ్య సరిహద్దు పరిస్థితులను పునరుద్ధరించేందుకు ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. పెట్రోలింగ్, కీలక ప్రాంతాల్లో వ్యవహరించాల్సిన తీరుపై ఒప్పందంలో స్పష్టంగా ఉంది. కీలక ప్రాంతాల్లో పెట్రోలింగ్, పశువుల మేత విషయాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఈ భేటీ ద్వారా సమస్య పరిష్కారాలకు అవకాశం దొరికింది. చర్చలు ఫలించాయి. చర్చలకు ఉండే శక్తి ఇదే‘ అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపారు. కాగా.. ఎల్ఏసీ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై భారత్– చైనా కీలక ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఈ ఒప్పందాన్ని ఇరుదేశాధినేతలు ఆమోదించారు

# తుఫాన్ ప్రభావంతో పలు రైళ్లు రద్దు

**శ్రీకాకుళం,**
తుఫాను కారణంగా ఈ నెల 24, 25 తేదీల్లో ఈస్ట్‌కోస్ట్ రైల్వే పరిధిలో అనేక రైళ్లు రద్దు చేసినట్లు రైల్వేశాఖ పీఆర్వో ఓ ప్రకటన విడుదల చేశారు. 24న కటక్–పారాదీప్ స్పెషల్, భువనేశ్వర్–ముంబై కోణార్క్ ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్–చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్–ఆనంద్‌విహార్ ఎక్స్‌ప్రెస్, పూరీ–షాలీమార్, న్యూఢిల్లీ–భువనేవ్వర్ ఎక్స్‌ప్రెస్, బెంగుళూరు–హౌరా ఎక్స్‌ప్రెస్ రద్దు కానున్నాయి. 25న పారాదీప్–పూరీ ఎక్స్‌ప్రెస్, చెన్నై–భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్, షాలీమార్–పూరీ, భద్రక్–ఖరగ్‌పూర్ స్పెషల్ రైళ్లను రద్దు చేసినట్లు ప్రకటనలో తెలిపారు.



శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌లో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. దానా తుఫాన్ ప్రభావంతో ఈ నెల 24, 25, 26 తేదీల్లో అటు భువనేశ్వర్, ఇటు విజయవాడ వైపు వెళ్లే 51 రైళ్లను రద్దు చేసినట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. రైల్వే ప్రయాణికులకు ఎటువంటి సమాచారం కావాలన్నా హెల్ప్‌లైన్ డెస్క్ సిబ్బందిని లేదా.. టోల్‌ఫ్రీ 08942- 286 213, 85912 85913 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ప్రయివేట్ టెలికం కంపెనీల దోపిడీని ప్రశ్నించలేరా

**–ఏకపక్షంగా టారిఫ్‌లు పెంచేస్తున్నాయి**
**–ఏటా లక్ష కోట్ల లాభాలు దండుకుంటున్నాయి**
**– ఎలన్ మస్క్‌కు అనుకూలంగా స్పెక్ట్రమ్ కేటాయింపు విధానం**
**– ట్రారుకి కేంద్ర మాజీ కార్యదర్శి శర్మ బహిరంగ లేఖ**

**న్యూఢిల్లీ :** ప్రయివేటు టెలికం కంపెనీలు ఏకపక్షంగా టారిఫ్‌ను పెంచుతున్నప్పటికీ టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రారు) ఎందుకు మౌనం వహిస్తోందని భారత ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఈఏఎస్ శర్మ నిలదీశారు. దీనిపై టెలికం శాఖ కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ మేరకు ఆయన ట్రారు ఛైర్మెన్ ఏకే లఖోటీకి ఓ బహిరంగ లేఖ రాశారు. రెండు ప్రముఖ టెలికం కంపెనీలు భారీగా టారిఫ్‌లను పెంచాయంటూ తాను జులై 10వ తేదీన కూడా ట్రారు, టెలికం శాఖ దృష్టికి తీసికెళ్లానని ఆయన అందులో గుర్తు చేశారు. ప్రయివేటు టెలికం కంపెనీలు నిస్సహాయులైన లక్షలాది మంది వినియోగదారుల నుంచి టారిఫ్‌ల రూపంలో వేల కోట్ల రూపాయలు దండుకుంటున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాకు చెందిన వ్యాపారవేత్త ఎలన్ మస్క్‌కు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం స్పెక్ట్రమ్ కేటాయింపు విధానాన్ని మార్చేసిందని ఈ నెల 22న రాసిన లేఖలో శర్మ ఆందోళన వ్యక్తం చేశారు. ‘2జీ స్పెక్ట్రమ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోకుండా ఎలన్ మస్క్ డిమాండ్‌కు సంబంధిత కేంద్రమంత్రి అంగీకారం తెలిపారు. ఉపగ్రహ స్పెక్ట్రమ్‌కు పాలనా సంబంధమైన కేటాయింపులు జరపాలని మస్క్ డిమాండ్ చేశారు’ అని తెలిపారు. డిజిటల్ మౌలిక సదుపాయాలను మరింత పెంచేందుకు వీలుగా మరోసారి టారిఫ్ పెంపుదలకు అనుమతించాలంటూ ఎయిర్‌టెల్ అధిపతి సునీల్ భారతి మిట్టల్ ఇటీవల చేసిన ప్రకటనను శర్మ ప్రస్తావించారు. ట్రారు, టెలికం శాఖ ఏవైనా అక్రమాలకు పాల్పడి ఉంటే వాటిని బయటికి తీసేందుకు స్వతంత్ర విచారణకు ఆదేశించాలని తాను క్యాబినెట్ కార్యదర్శికి లేఖ రాశానని శర్మ తెలిపారు. ఒకవేళ అక్రమాలు జరిగి ఉంటే వాటిపై పార్లమెంట్, ప్రజలు చర్చించే అవకాశం లభిస్తుందని అన్నారు. ఏటా లక్ష కోట్ల రూపాయల అదనపు లాభాలు ఆర్జించడానికి టెలికం కంపెనీలు ఏకపక్షంగా టారిఫ్‌లు పెంచితే దానిపై ట్రారు గళం విప్పాల్సిన అవసరం లేదా అని శర్మ తన లేఖలో ప్రశ్నించారు.




## బ్యాంక్ ఆఫ్ బరోడా కోటి విరాళం




**హైదరాబాద్**
ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందుతూనే ఉన్నాయి. తాజాగా బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.కోటి విరాళం అందజేసింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ రితేష్ కుమార్, డీజీఎం ఎంవీఎస్ సుధాకర్ లు ఇందుకు సంబంధించిన చెక్ ను అందజేసారు. దీనికి స్పందిస్తూ..వారికి సిఎం రేవంత్ అభినందనలు తెలిపారు.

## శ్రీశైలానికి వరదప్రవాహం

**–నాలుగు క్రస్ట్ గేట్లు ఎత్తి నీటి విడుదల**

**శ్రీశైలం**
జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. గురువారం ఉదయం ప్రాజెక్టు నాలుగు క్రస్ట్ గేట్లను ఎత్తి నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు గేట్ల ద్వారా 41,590 క్యూసెక్కుల నీరు వస్తుండగా.. విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 28,92 క్యూసెక్కులు వరద వస్తున్నది. అలాగే సుంకేశుల నుంచి 1,18,776 క్యుసెక్కుల నీరు శ్రీశైలానికి వస్తున్నది. కాగా, సాయంత్రం వరకు రిజర్వాయర్‌కి 1,89,328 క్యూసెక్కుల నీరు ఇన్‌ఎ÷–లో వచ్చి చేరుతున్నది. ఈ క్రమంలో నాలుగు గేట్లను ఎత్తి 1,12,800 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. కుడి, ఎడమగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. కుడిగట్టు జల విద్యుత్ కేంద్రం ద్వారా 9127 క్యూసెక్కులు, ఎడమగట్టు జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా మరో 96,600 క్యూసెక్కుల వరద సాగర్ వైపు పరుగులు తీస్తున్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం నీటి నిల్వ 215 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం పూర్తిస్థాయిలో నీటి నిల్వ ఉందని అధికారులు వివరించారు.

# ప్రభుత్వ ఉద్యోగులే డ్రగ్స్ సోల్జర్స్

(మొదటి తరువాయి)

ఏర్పాటు చేయబోతోంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయనుంది. ఇప్పటి వరకు డ్రగ్స్ వాడకం నగరాలకు, పట్టణాలకు మాత్రమే పరిమితం అయ్యేది. ఇప్పుడు గ్రామస్థాయికి చేరుకుంది. కొన్ని ప్రాంతాల్లో స్కూల్‌కు సమీపంలో ఉన్న దుకాణాల్లో కూడా డ్రగ్స్ పెడ్లర్లు అమ్మకాలు మొదలు పెట్టారు. ఇలా రోజుకో రూపంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను విక్రయించే ముఠాలను అరికట్టడం పోలీసులకు ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఒకట్రెండు డిపార్టమెంట్లతో దీన్ని నిర్మూలించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా చైతన్యం అవుతున్న వాళ్లు తక్కువమందే ఉంటున్నారు. ప్రజల సహకారంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఓవైపు పెడ్లర్లపై ఉక్కుపాదం మోపుతూనే వినియోగ దారులను అరికట్టే ప్రయత్నాల్లో ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తోంది. ప్రభుత్వ టీచర్లు, ప్రిన్సిపల్, రెవెన్యూ అధికారులను ఇందులో భాగస్వాములను చేయనుంది. వీరితోపాటు వైద్యులు, పారామెడికల్ స్టాఫ్, ఆశా వర్కర్లు, అంగన్వాడీలతో కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. వీళ్లకు డ్రగ్స్ కంట్రోల్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామస్థాయిలో పోలీస్ సర్వేలెన్స్‌కు దూరంగా మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వారి వివరాలు సేకరించనున్నారు. వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, వాటికి దూరంగా ఉండేలా చేయనున్నారు. ఇలా దశల వారీగా వివిధ ప్రణాళికలు అమలు చేసి డ్రగ్స్‌రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. పబ్బులు, ఇతర ప్రైవేటు పార్టీలపై దాడులు చేస్తోంది. అమ్మేవారిపై నిఘా పెట్టారు. కొంటున్న వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. విమానాశ్రయం, బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లలో తనిఖీలు విస్తృతం చేశారు. అనుమానం ఉన్న వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఉద్యోగులందరితోపాటు ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని ప్రభుత్వం చూస్తోంది

# రైతుల కోసం జైలుకు వెళ్లడానికి సిద్ధమే

(మొదటి తరువాయి)



ఇస్తామని చెప్పి మోసం చేసిన ఈ చార్ సౌ బీస్‌గాని మీద కేసులు పెట్టాలి. రైతుబంధు ఎగ్గొట్టి, రుణమాఫీ చేయనందుకు రైతులు కేసులు పెట్టాలి. 2 లక్షల ఉద్యోగాలని చెప్పి.. ఇప్పటి వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వనందుకు యువత కేసులు పెట్టాలి. ఇలా అన్ని వర్గాలు పోలీసు స్టేషన్ల ముందు లైన్లు కట్టి చీటింగ్ కేసు పెడితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఈ రాష్ట్రంలో మిగలడు అని కేటీఆర్ తెలిపారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నేతలను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన రైతన్నల ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ నుంచి ఉదయం ఏడున్నరకు వెళ్లినం.. కానీ కాంగ్రెస్ పాలన ఎట్ల ఉందంటే.. అన్ని పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. మేడ్చల్ వద్దనే 45 నిమిషాలు పట్టింది. ఇక డిచ్‌పల్లి వద్ద కొందరు మహిళలు రోడ్డుకు అడ్డంగా కూర్చుని ధర్నా చేస్తున్నారు. ఏం కష్టమొచ్చింది అని దిగాను. వాళ్లు పోలీసోళ్ల భార్యలు. వన్ పోలీసింగ్ కావాలని డిచ్‌పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్నారు. ధర్నా చేస్తున్న మమ్మల్ని రక్తం కారేలా గుంజుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆ ఆడబిడ్డలు. అఖరికి కాంగ్రెస్ పాలనలో పోలీసోళ్ల భార్యలు ధర్నాలు చేసే పరిస్థితి.. వారు కూడా పోలీసోళ్ల చేతిలో దెబ్బలు తినే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ మండిపడ్డారు. పోలీసులను కోరుతున్నా.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ఇలాంటి కిరాతక పనులు బీఆర్ఎస్ పాలనలో చేయలేదు. మంత్రినో, కంత్రినో ఫోన్ చేస్తే ఆగం కాకండి.. న్యాయం, ధర్మం ప్రకారం నడుచుకోండి. పోలీసులైనా, అధికారులైనా ఎక్స్‌ట్రాలు చేస్తే పేర్లు రాసిపెట్టి మిత్తితో సహా ఇస్తాం. రేవంత్ రెడ్డి రాజు, చక్రవర్తి కాదు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులతోనే కొట్లాడినం.. వీడెంత చిట్టినాయుడు.. గింతంత మనిషి.. వాని చూసి ఆగం కావొద్దు. ఉద్యోగులు పద్ధతి ప్రకారం ఉద్యోగం చేయండి. అతికి పోతే మా టైమ్ వచ్చాక మిత్తితో సహా ఇస్తామని కేటీఆర్ హెచ్చరించారు. దే ఆదిలాబాద్‌లో ఖానాపూర్ చెరువు వద్ద 2 వేల ఇండ్లు కూలగొట్టేందుకు అధికారులు వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆ ఇండ్లకు పర్మిషన్లు, పట్టాలు ఇచ్చారు. బాధితుడు బొడిగెం గంగన్న నాలుగు తిట్లు తిట్టిండు. ఇల్లు కూలగొడితే ఎవడన్న ఊకుంటాడా..? ఆయన తిట్టిండని ఆయన మీద కేసు పెట్టారు.. జైల్లో పెడుతారట.. వంద రోజుల్లో అన్ని చేస్తానని తప్పించుకున్న లుచ్చాగాళ్ల మీద కేసులు పెట్టాల్నా.? పేదల మీద కేసులు పెట్టాల్నా..? అల్లం బెల్లం ఇస్తామని అడ్డగోలు మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్న లుచ్చాగాళ్లపై చీటింగ్ కేసులు పెట్టాలి. రైతుల మీద కేసులు పెడుతాం అంటే ఊరుకునేందుకు సిద్ధంగా లేమని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# రాహుల్ ఆలోచనలకు భిన్నంగా రాష్ట్ర కాంగ్రెస్

(మొదటి తరువాయి)

తెలిపారు. పార్టీ ఫిరాయించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందనే అభిప్రాయాన్ని కల్గించే విధంగా పార్టీ వ్యవహారం ఉన్నట్లు పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో పోచారం ఇంట్లో సమావేశం నిర్వహించడాన్ని ఎమ్మెల్సీ తీవ్రంగా తప్పుబట్టారు. ముఖ్య అనుచరుడి హత్యతో తీవ్ర మనోవేదనకు గురైనఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై కూడా అసహనాన్ని వ్యక్తం చేస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను జీర్ణించుకోలేక తీవ్ర మానసిక వ్యధతో ఏఐసీసీ చీఫ్‌కు జీవన్ రెడ్డి లేఖ రాశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గురించి లేఖలో సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నన్ను అగౌరవంగా, అవమానంగా చూస్తోంది. నా భవిష్యత్తు కార్యాచరణ పార్టీనే మార్గదర్శకం చేయాలి. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్‌లో తనకు జరుగుతున్న అన్యాయం, పరిణామాలను వివరిస్తూ ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్ అనుచరుడిగా భావించే సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిని హత్య చేశాడని వెల్లడించారు. పదేండ్లు అనేక దౌర్జన్యాలను ఎదుర్కున్నామని.. కాంగ్రెస్ ముసుగు కప్పుకొని మళ్ళీ దౌర్జన్యాలు చేస్తామంటే ఎలా భరించాలని అడిగారు. పార్టీని కన్నతల్లి అనుకున్నానని.. పార్టీ తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌పై పోటీ చేయమంటే చేశానన్నారు. నన్ను ప్రతిపక్షాలు ఏకాకిని చేసి హేళన చేసినా తట్టుకొని నిలబడ్డాను. పార్టీ అధిష్ఠానం నా గౌరవాన్ని కాపాడతానని నోటిమాటగా చెప్పింది. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు ఉన్నాడు. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి. పది మంది ఎమ్మెల్యేలు లేకపోతే ప్రభుత్వం కొనసాగాదా.. రాహుల్ ఏం చెప్తున్నాడు. మనం ఏం చేస్తున్నాం. మా పార్టీ నాయకుడు గంగారెడ్డిని చంపిన వ్యక్తి బీఆర్ఎస్ తరపున ఎన్నికల్లో డబ్బులు పంచారు. గంగారెడ్డిని చంపిన సంతోష్‌పై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయి. గంగారెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నేను ప్రపోజ్ చేశారు. ఎవరి అండదండలు చూసుకొని సంతోష్ మా నాయకుడిని చంపాడు అంటూ ఆయన ప్రశ్నలు కురిపించారు. అలాగే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై కూడా జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ పార్టీ పుట్టిందే మా ఇంట్లో అంటున్నాడు. మీ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ పుడితే పరాయి ఇంటికి ఎందుకు వెళ్ళాడు. సంజయ్ ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీకి ఓటేశాడా.. నేను రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. సంజయ్ చొక్కారావు మనవడిని అని చెప్పుకుంటున్నారు. ఇందిరా గాంధీ కష్టకాలంలో ఉన్నప్పుడు చొక్కారావు జనతా పార్టీలో చేరాడు. సంజయ్ టీఆర్ఎస్‌లో ఎన్నడూ లేడు. అక్కడి ఉద్యమ నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల సంజయ్ తెరపైకి వచ్చాడు. అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీలో చేరతామంటే ప్రజాస్వామ్యం ఉంటుందా. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కేసీఆర్ పరిస్థితి ఏమయిందని అంటూ వ్యాఖ్యలు చేశారు. అలాగే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పైనా ఎమ్మెల్సీ విరుచుకుపడ్డారు. భట్టికి ప్రతిపక్ష నేత హోదా పోవడానికి కారణం పోచారమన్నారు. పోచారం లాంటి వాడిని పార్టీలో చేర్చుకోవడం ఏంటి? పోచారం సలహాదారుడు ఏంటి. పార్టీ ఫిరాయింపుల క్రమబద్ధీకరణ విషయంలో పోచారం సలహాలు ఇవ్వగలడు అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. నేను నిద్రలేని రాత్రులు గడుపుతున్నాను. పార్టీని వదిలి వెళ్ళాలనే ఆలోచన చేయలేకపోతున్న. అవమానాలు భరించుకుంటూ ఉండాలా? రేవంత్ మా నాయకుడు. ఆయన్ని తప్పకుండా కలుస్తాను. కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన మా వ్యక్తిగతం అని పీసీసీ చీఫ్ భావిస్తే నేనేం చేయగలను. పార్టీ పట్ల గౌరవం లేకనే నేను ఇక్కడి దాకా వచ్చానా.. ఇప్పటికీ నాకు పార్టీపై గౌరవం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్ నాయకత్వంలో ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తోంది. నేను రాజకీయం చేయడం లేదు. సంజయ్ భుజాలు తడుముకుంటున్నాడు.

# కేంద్ర కేబినెట్ లో ఏపీకి వరాలు

(మొదటి తరువాయి)

రాజధాని అమరావతిని కలుపుతూ కొత్త రైల్వే ప్రాజెక్టు చేపట్టనున్నట్టు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నది పై 3.2 కి.మీ పొడవైన వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. ఏపీలో కొత్త రైల్వే లైన్ అమరావతి మీదుగా ఎర్రుపాలెం నుంచి నంబూరు మధ్య ఏర్పాటు కానుంది. ఈ రైల్వే లైన్‌తో దక్షిణ, మధ్య, ఉత్తర భారత్‌తో అనుసంధానం మరింత సులువు కానుంది. అమరావతి స్తూపం, ఉండవల్లి గుహలు, అమర లింగేశ్వరస్వామి ఆలయం, ధ్యానబుద్ధ ప్రాజెక్టుకు వెళ్లే వారికి సులువైన మార్గంగా అభివృద్ధి చేయనున్నారు. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను అనుసంధానిస్తూ ఈ రైల్వేలైన్ ఏర్పాటు కానుంది. బిహార్‌లో రూ.4,553 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నర్కతియాగంజ్-రక్సాల్- సీతామఢీ-దర్భంగా; సీతామఢీ-ముజఫర్‌పూర్ కారిడార్ డబ్లింగ్ పనులు చేపట్టనున్నారు. మొత్తంగా 256 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాజెక్టుతో ఉత్తరప్రదేశ్, ఉత్తర బిహార్‌లకు ప్రయోజనం చేకూరనుంది. ఏపీ, బిహార్‌లలో చేపట్టే ఈ రైల్వే ప్రాజెక్టులను నాలుగేళ్లలో పూర్తి చేయనున్నారు. అంతరిక్ష రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు రూ.1,000 కోట్ల వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ఫండ్ దాదాపు 40 స్టార్టప్‌లకు తోడ్పాటు అందించే అవకాశం. అంతర్జాతీయంగా పోటీతత్వాన్ని బలోపేతం చేయడంతో పాటు ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ప్రోత్సహం కల్పించేలా ఈ నిధి ఉపయోగపడను

# వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్టరింగ్ యూనిట్

(మొదటి తరువాయి)

ఆధునికీకరిస్తున్నామన్నారు. వరంగల్‌లో రూ.650 కోట్లతో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దక్షిణ మధ్య రైల్వే బ్జడెట్‌ను పెంచామన్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 5 వందే భారత్ రైళ్లు ఉన్నాయని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. మరిన్ని తీసుకొస్తామన్నారు. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పనులు చేస్తున్నట్లు వివరించారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి రూ.650 కోట్లు అవసరమని చెప్పారు. ఘట్‌కేసర్ వరకు ప్రస్తుతం ఎంఎంటీఎస్ సర్వీసు ఉందని.. అక్కడి నుంచి యాదాద్రి వరకు విస్తరించాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం సహకరించకున్నా ఎంఎంటీఎస్ సర్వీసును పొడిగిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఎంపీలు సురేష్‌రెడ్డి, కావ్య, డీకే అరుణ, రఘునందన్‌రావు పాల్గొన్నారు. పలు సమస్యలను వారు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈదుల నాగులపల్లి స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని ఎంపీ రఘునందన్ రావు కోరారు. కొల్లూరు, ఈదుల నాగులపల్లి రైల్వే బ్రిడ్జిని అభివృద్ధి చేయాలన్నారు. జర్నలిస్టులు, దివ్యాంగులకు రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలని కోరారు. మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే లైన్ పూర్తి చేయాలన్నారు

# సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

(మొదటి తరువాయి)

సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం సమయానికి దీపావళి బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750లు అందుకోనున్నారు. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు ఈ బోనస్ అందనుంది. బొగ్గు పరిశ్రమ కోసం జేబీసీసీఐ విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలిచ్చారు. ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద రూ.796 కోట్లను కంపెనీ పంపిణీ చేసిందని సింగరేణి సీఎండీ తెలిపారు.

# ఎట్టకేలకు జానీ మాస్టర్‌కు బెయిల్

(మొదటి తరువాయి)

నమోదు చేశారు. ఈ క్రమంలో రెండు వారాలుగా ఆయన చంచల్‌గూడ జైలులో ఉన్నారు. పోక్సో చట్టం కింద కేసు నమోదవడంతో ఆయనకు ప్రకటించిన నేషనల్ అవార్డును నిలిపివేస్తున్నట్లు అవార్డుల కమిటీ ప్రకటించింది. ఈ అవార్డు ఫంక్షన్ కోసం జానీ మాస్టర్ మధ్యంతర బెయిల్ కూడా పొందారు. తాజాగా మరోసారి తనకు బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించగా షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. జానీ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ ఆయన అసిస్టెంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2017లో జానీ మాస్టర్ పరిచయ మయ్యాడు. 2019లో అతని బృందంలో సహాయ నృత్య దర్శకురాలిగా చేరాను. ముంబయిలో ఓ సినిమా చిత్రీకరణ నిమిత్తం జానీ మాస్టర్‌తో పాటు నేను, మరో ఇద్దరు సహాయకులం వెళ్లాం. అక్కడ హోటల్‌లో నాపై జానీ మాస్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే పని నుంచి తొలగిస్తానని, సినిమా పరిశ్రమలో ఎప్పటికీ పని చేయలేవని బెదిరించాడు. దీన్ని అవకాశంగా తీసుకుని.. హైదరాబాద్ నుంచి ఇతర నగరాలకు సినిమా చిత్రీకరణకు తీసుకెళ్లిన సందర్భాల్లో పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. షూటింగ్ సమయంలోనూ వ్యానిటీ వ్యాన్‌లో అసభ్యంగా ప్రవర్తించేవాడు. వేధింపులు భరించలేక జానీ మాస్టర్ బృందం నుంచి బయటకొచ్చేశాను. అయినా సొంతంగా పని చేసుకోనివ్వకుండా, ఇతర ప్రాజెక్టులు రానీయకుండా ఇబ్బంది పెట్టాడని ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నారు.

### కాంగ్రెస్‌కు ఎటిఎంలా

# మూసీ సుందరీకరణ

(మొదటి తరువాయి)

జరిగితే.. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో మూసీ పేరుతో దోచుకోవాలని చూస్తున్నారంటూ ÷ర్ అయ్యారు. ఉద్యోగులకు సరిగ్గా జీతాలు ఇవ్వలేకపోతున్నారు కానీ.. మూసీ కోసం రూ. 1.50 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తీసుకువస్తారని నిలదీశారు. మూసీ కోసం అంత అప్పు చేయడం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. మూసీ నది సుందరీకరణ కోసం లక్షన్నర కోట్లు అప్పు చేస్తే ఆ భారం ఎవరిపై పడుతుందని కాంగ్రెస్ సర్కార్‌ను బండి సంజయ్ నిలదీశారు. ఇప్పటికే రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందన్నారు. వడ్డీల రూపంలో రూ. 10 నెలల్లోనే రూ. 60 వేల కోట్లు కట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేతులెత్తేసిందని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని చెబుతూనే.. కాంగ్రెస్ దోపిడీకి, పేదల ఇళ్ల కూల్చివేతలకు తాము వ్యతిరేకం అని బండి సంజయ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ తీరుకు నిరసనగా శుక్రవారం నాడు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు కేంద్ర మంత్రి. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేయడాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకత్వంలో శుక్రవారం నాడు మహాధర్నా చేపట్టనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడి నాయకత్వంలో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొననున్నట్లు సమాచారం. మూసీ సుందరీకరణ పేరుతో ప్రజల ఇళ్లను కూల్చొద్దని డిమాండ్ చేస్తోంది బీజేపీ. అదే సమయంలో మూసీ ప్రాజెక్టు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ దోపిడీకి పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు

# సంపాదకీయం

## కుటుంబం అంతా జగన్..మాయ !

జగన్ అంతరంగం ఏమిటో బయటపడ్డది. చెల్లికి తల్లికి వాటా చెల్లించకుండా కేసులు వేసిన ఘనుడు ..ప్రజలకు మేలు చేస్తాడని, చేశాడని అనుకోవడం భ్రమే అవుతుంది. నీకింత..నాకింత అన్న చందంగా ఐదేళ్లు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్ ఓ మంచి నేతగా మాత్రం నిరూపించుకోలేక పోయారు. అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో ఎపిని దేశంలోనే అగ్రభాగానా నిలిపే అవకాశం వచ్చినా వదులుకున్నారు. ఐదేళ్లలో పోలవరం పూర్తి చేయలేదు. రాజధాని అన్నది లేకుండా చేశారు. అభివృద్ధి అన్నది లేకుండ ఆచేశారు. బటన్ నొక్కుడే అభివృద్ధి అని భ్రమింప చేశారు. విశాఖలో రాజసౌధాలు నిర్మించుకున్నారు. తానే మళ్లీ ముఖ్యమంత్రి అయి..అందులో విలాసాలు సాగించాలని అనుకున్నారు. ఇలా చెప్పకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ప్రజలను ఓటింగ్ యంత్రాలుగా గుర్తించి వారికి తాయిలాలు పంచి, వారినుంచి ఓట్లు పొందాలని చూశారు. కానీ ప్రజలు జగన్ నైజాన్ని గమనించి గట్టిగా బుద్ధి చెప్పారు. ఇంతటి వికృత ప్రవర్తన కలిగిన వ్యక్తి.. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును భ్రష్టు పట్టించారు. తండ్రిలా జగన్ ఏనాడూ ప్రజల గురించి ఆలోచించలేదు. ప్రజలను దూరం పెట్టారు. ఇప్పుడు అధికారం పోగానే నా ప్రజలో అంటూ పాలోమని పోవడం..పరామర్శించడం మాత్రం నేర్చుకున్నారు. ఇలా నమ్మిన ప్రజలే జగన్‌ను గద్దె నెక్కించిన పాపానికి ఐదేళ్లపాటు అష్టకష్టాలు అనుభవించారు. రాజధాని లేకుండా పోయింది. అడుగు మేర రోడ్డు కూడా పడలేదు. లిక్కర్, ఇసుక, భూముల దోపిడీ జరిగింది. ఈ విషయంలో ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇంతలా విపరీత ప్రవర్తన ఉన్న జగన్ తన చిన్నాన్న మర్డర్ కేసును తేల్చాలని ఏనాడూ భావించలేదు. ఇప్పుడు కుటుంబానికి న్యాయం చేయడానికి ముందుకు రావడం లేదు. అందుకే జగన్ చుట్టూ ఇలాంటి వారే చేరారు. మాట తప్పను.. మడమ తిప్పను అని పదేపదే చెప్పే వైకాపా అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన సొంత కుటుంబంలోని తల్లి, చెల్లి విషయంలోనే మాట తప్పి, మడమ తిప్పారు. ప్రేమతో చెల్లికి ఆస్తులు ఇస్తానని అవగాహన ఒప్పందం కుదుర్చుకుని మరీ ఇప్పుడు తూచ్ ఇవ్వనుపో అన్నారు. రాజకీయంగా విభేదించారన్న కారణంగా తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలపై ఏకంగా కోర్టుకెక్కారు. షర్మిల రాజకీయంగా, వ్యక్తిగతంగా ఆరోపణలు చేసి తన పరువు, ప్రతిష్ఠలను దెబ్బతీశారని, ఆమెకు తనపై ప్రేమ లేదని తేలిందని, అందువల్ల చెల్లికి ఇచ్చిన గిఫ్ట్‌డీడ్‌ను రద్దు చేసుకుంటున్నానని వెల్లడించారు. ఆమెను దూరం పెట్టిందే జగన్. ఆమెను రాజకీయంగా దూరం చేసి, ఏకాకిని చేసిన తరవాతనే షర్మిల తెలంగాణలో కాలు మోపారు. తల్లిని పార్టీ బాధ్యతల నుంచి దూరం చేశారు. ఇవన్నీ కూడా కావాలనే చేసిన జగన్ ఇప్పుడు ఆస్తుల విషయంలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తారని అనుకోవడం మనదే తప్పు. జగన్ ప్రజల ఆస్తులనే తనవిగా చేసుకున్న తీరును గత ఐదేళ్లలో చూశాం. ఎపిని 50 ఏళ్లపాటు వెనక్కి నెట్టారు. ఫ్యూడల్ మనస్తత్వంతో పాలన చేసే వారికి తరతమ భేదాలు ఉండవు. అందుకే ఇప్పుడు ఇంట్లోనూ వాటాలు, ఆస్తుల గొడవలు సృష్టించారు. ఇలాంటి వారు ఎంతకైనా తెగిస్తారని షర్మిల అంటూనే ఉన్నారు. ప్రేమానుబంధాలతో ఆస్తుల్లో వాటా ఇచ్చారన్న కృతజ్ఞత లేకుండా షర్మిల తనకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టిందని జగన్, భారతిలు పేర్కొన్నారు. అంతేగాకుండా అవాస్తవాలు, తప్పుడు ప్రకటనలు చేశారని పేర్కొన్నారు.ఈ చర్యలు తనను రాజకీయంగా వ్యతిరేకించడంతోపాటు వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీశాయన్నారు. అంతేగాకుండా అన్నాచెల్లెళ్ల అనుబంధంపై ప్రభావం చూపి ప్రేమ, అనుబంధాలను తగ్గించేలా చేశాయన్నారు. రాజకీయ ప్రేరేపితు రాలైన చెల్లి వ్యక్తిగతంగాను బురద చల్లారని, దీంతో ఆవేదనకు గురైన తాను తమ మధ్య ఎలాంటి ప్రేమ మిగలలేదని గుర్తించినట్లు తెలిపారు. అందుకే చెల్లికి ఇవ్వాలన్న వాటాలు ఇవ్వడానికి చేసిన అవగాహన ఒప్పందం, తల్లికి గిఫ్ట్‌డీడ్ అమలు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. షర్మిల దురుద్దేశపూరిత చర్యల ద్వారా వాటాల బదలాయింపు అక్రమంగా జరిగాయని పేర్కొన్నారు. నిజమే రేపు..ఓటర్లు కూడా తమకు ఓటేయలేదని వారికి ఎలాంటి ప్రయోజనాలు కల్పించబోనని కూడా జగన్ చెప్పే ఆస్కారం ఉంది. జగన్ ప్రవర్తనను గుర్తించి ఓటర్లు ఇప్పటి నుంచే జాగ్రత్తగా ఉండాలి. తన ప్రయోజనాలకు భిన్నంగా ఉండే ఎవరిని కూడా జగన్ క్షమించరు. వారు కుటుంబ సభ్యులైనా, రాజకీయ నేతలైనా, ప్రజలైనా జగన్‌కు ఒక్కటే. ఐదేళ్ల పాలనలో ఇదే అనుసరించారు. ఇప్పుడు కుటుంబంలో అనుసరిస్తున్నారు. చెల్లి షర్మిలకు ఆస్తి పంపకాల్లో భాగం ఇవ్వడానికి కుదిరిన ఒప్పందంలో భాగంగా ట్రస్టీగా తల్లి విజయమ్మ పేరుతో గిఫ్ట్‌డీడ్ చేసిన జగన్ ఇప్పుడు దాన్ని రద్దు చేసుకుంటానంటున్నారు. గిఫ్ట్‌డీడ్‌లో పేర్కొన్న ఆస్తులను ఆటంకాలు లేకుండా అనుభవించవచ్చని, ఇందులో దాతతోపాటు ఎవరూ జోక్యం చేసుకోరనేది ఒప్పందంలో కీలకాంశం. అయితే తనతో సహా ఎవరూ ఆస్తి పంపకాల్లో జోక్యం చేసుకోరని హామీ ఇచ్చాక దానికి విరుద్ధంగా రద్దు చేసుకోవడం చెల్లదని న్యాయనిపుణులు చెబుతున్నారు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంపాదించిన ఆస్తుల్లో తనకు, తన పిల్లలకు దక్కాల్సిన వాటా ఇవ్వకుండా.. సోదరుడు జగన్ అన్యాయం చేశారని మరోవైపు వైఎస్ షర్మిల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అరకొర ఆస్తులిచ్చి వెళ్లగొట్టాలని చూడటమే కాకుండా, ఆస్తుల పంపకానికి సంబంధించి తనతో చేసుకున్న ఒప్పందాన్ని కూడా తుంగలో తొక్కారని మండిపడ్డారు. తల్లిపైనా, చెల్లిపైనా కేసు పెట్టి, కుటుంబాన్ని కోర్టుకీడ్చేంత నీచానికి ఒడిగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తుల విషయం సెటిల్ చేసుకోవాలంటే.. జగన్‌కు, అవినాష్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడకూడదని తనకు షరతు పెట్టడంపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు. మొత్తంగా జగన్ ఆస్తుల గొడవ కారణంగా ఆయన మనస్తత్వం ప్రజలకు అర్థం అయివుండాలి. ఐదేళ్లుగా అనుభవంలోకి వచ్చి ఉండాలి. అందువల్ల ఎపి ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే. జగన్ లాంటి నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. రాజకీయాల్లో త్యాగాలు చేయని వారిని కూడా ప్రజలు ఆదరించరాదు.

# కోటా తీర్పుపై శాసనిక చర్యలేవీ?

ఎస్సీ, ఎస్టీల్లో అత్యంత వెనుకబడిన కులాలు, జాతులకు విద్య, ఉద్యోగ రంగాల్లో తగిన రిజర్వేషన్లు అందించేలా రాష్ట్రాలు ప్రాధాన్యతలతో కూడిన చర్యలు తీసుకోవాలని, సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఆగస్టు ఒకటిన తీర్పునిచ్చింది. దీనికి వ్యతిరేకంగా న్యాయ సమీక్ష చెయ్యాలని దాఖలైన 32 పిటిషన్లను విచారించనవసరం లేదని, ఇదే రాజ్యాంగ ధర్మాసనం తాజాగా కొట్టి వేసింది. ఈ నేపథ్యంలో, మన రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి, ఎస్సీ కులాలు, ఎస్టీ తెగలన్నీ ఏకరూప అభివృద్ధి సాధించేందుకు మార్గాన్ని సుగమం చేయాలి. ఎస్సీ కులాల్లో సంచార, అర్ధ సంచార, స్థిర జీవితం కలిగిన కులాలు ఉన్నాయి. ఎస్సీ కులాల్లో వృత్తిపరమైన శ్రేణీయ వ్యవస్థ ఉంది. అట్టడుగున పారిశుద్ధ్య కులాలు, ఆపైన చర్మకార కులాలు పూర్తిస్థాయి పైన నేత, నీరుకట్టు వృత్తి కులాలు ఉన్నాయి. శ్రేణీయ వ్యవస్థలో అట్టడుగున పారిశుధ్య పనిలో ఉన్న రెల్లి, తోటి, మెహతార్, పాకి, పంచమ, గొడగలి, గొడారి వంటి కులాల వారికీబీ చర్మకారులైన మాదిగ, అరుంధతీయ, ఆది జాంబవ, డక్కలి, చిందు, బైండ్ల, మోచి, సమగర, మాంగ్, మాతంగ, మాదిగ దాసు, మాదిగ మాష్టి మొదలగు కులాల వారికీబీ సంచార, అర్ధ సంచార జీవనంలో వున్న బుడగ జంగం, డక్కలి, చిందు, మాష్టీ మొదలగు అనేక కులాల వారికీ విద్యా, ఉద్యోగాల్లో తగిన ప్రాతినిధ్యం లేని, అసలే ప్రాతినిధ్యం లేని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. పేదరికం, కుల వివక్ష, నిరుద్యోగంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఎస్టీలలో అటవీ ప్రాంత, కొండ ప్రాంతాల్లో చెంచు, కోయ, గోండు మొదలగు ఆదివాసీ తెగలు ఉన్నాయి. అలాగే మైదాన ప్రాంతంలో యానాది, ఎరుకల, లంబాడి, సుగాలి మొదలగు ఆదివాసి తెగలున్నాయి. ఇందులో యానాది జాతి ఆదిమ జాతి. ఈ తెగ ఇప్పటికీ పంట పొలాలలో చెట్లు, పుట్టలు తిరిగి ఎలుకలు, పాములు పట్టుకునే దుర్భర నిరుపేద పరిస్థితుల్లోనే ఉన్నారు. కాగా ఎస్టీ రిజర్వేషన్లలో విద్యా, ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ రిజర్వేషన్లను ఎరుకల, లంబాడి, సుగాలి తెగలవారే సింహభాగం అనుభవిస్తున్నారు. దేశంలో ఎస్సీ, ఎస్టీలు విద్య, ఉద్యోగ రిజర్వేషన్లను ఉపయోగించుకున్న తీరుతెన్నుల మీద పరిశీలనకు కేంద్ర న్యాయశాఖ 1965లో బి.ఎన్. లోకూర్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అదే ఏడాది తన తుది నివేదికను సమర్పించింది.



ఎస్సీ, ఎస్టీల మధ్య అభివృద్ధి వ్యత్యాసాలు తీవ్రంగా పెరిగాయని ఈ కమిటీ తన నివేదికలో స్పష్టం చేసింది. అంతేకాకుండా, తమ జనాభా నిష్పత్తుల కంటే రిజర్వేషన్లలో సింహభాగం అనుభవించిన పద్నాలుగు ఎస్సీ, ఎస్టీ సమూహాలను రిజర్వేషన్ జాబితా నుంచి తొలగించమని, నాటి లోకూర్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి తుది నివేదికలో స్పష్టంగా సూచనలు చేసింది. లోకూర్ కమిటీ నాడు డీ రిజర్వ్ చెయ్యమని సూచించిన కులాల జాబితాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మాల కులం కూడా ఉందనేది వాస్తవం. తెలుగు రాష్ట్రాల్లో మాదిగ ఉద్యమ ప్రభావంతో అత్యంత వెనుకబడిన ఆదివాసులు తుడుం దెబ్బ ఉద్యమాన్ని ప్రారంభించారు. బీసీల్లో అత్యంత వెనుకబడిన వర్గాలు ఎంబీసీ ఉద్యమాన్ని ప్రారంభించారు. వామపక్ష, కమ్యూనిస్టులు కూడా కుల నిర్మూలన పోరాట సమితి, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి వంటి సంఘాలను పెట్టారు. ముస్లిం మైనారిటీలలో వెనుకబడిన సమూహాలకు రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్యమం ముందుకు వచ్చింది. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలనే ఉద్యమం ప్రారంభమైంది. ఇండియా సంయుక్త రాష్ట్రాల బహుజన కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపన దాకా, మాదిగ ఉద్యమం ప్రభావం చూపింది. గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలన ప్రాజెక్టుల రూపకల్పనలు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాలు రూపొందాయి. పంపకంలో హేతుబద్ధీకరణ (వర్గీకరణ) లేకపోవడం వల్ల, ఈ చట్టాల అమలు ద్వారా కూడా ఎస్సీ, ఎస్టీల్లో సాపేక్షికంగా బలమైన కులాలు, జాతులు, తెగలవారే సింహభాగం లబ్ధిని కైవశం చేసుకున్నారు. వర్గీకరణ సమస్య పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటివరకూ ఎటువంటి శాసనిక ప్రక్రియలు, చర్యలూ చేపట్టకపోవడంతో ఆంధ్రప్రదేశ్ మాదిగలు అసంతృప్తితో ఉన్నారు. ఇక తెలంగాణలో రిజర్వేషన్ల వర్గీకరణ ప్రక్రియ అధ్యయనానికి రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ పన్నెండున మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు అయింది. అలాగే, సమస్య అధ్యయనానికి ఏకసభ్య జుడిషియల్ కమిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. 2018లో ప్రభుత్వ గజెట్‌లో ప్రచురింపబడిన, ఇప్పటికి తాజా గణాంకాలైన 2011 జనాభా లెక్కల ఆధారంగా రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ ప్రక్రియను పూర్తిచేయాలి. ఎస్సీలు, ఎస్టీలకు చాలాకాలంగా దీర్ఘకాలికమైన, విధానపరమైన అపరిష్కృత సమస్యలు ఎన్నో ఉన్నాయి. అందులో%-% 1. పెరిగిన జనాభా శాతానికి అనుగుణంగా రిజర్వేషన్ శాతాన్ని పెంచుకోవడం. 2. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు జరిపించుకోవడం 3. భూమి, ఉపాధి, గృహ వసతులు కల్పించుకోవడం. 4. పారిశ్రామిక, వ్యాపార, పెట్టుబడి నైపుణ్యాలు పెంచుకోవడం. 5. నిరుద్యోగ నిర్మూలన, కులవివక్ష, అత్యాచారాల నిర్మూలన. 6. ఎస్సీ, ఎస్టీల్లో సంపన్న శ్రేణిని రిజర్వేషన్ల విధానం నుంచి మినహాయించడం మొదలైనవన్నీ కొన్ని ముఖ్య సమస్యలు. అయితే, ఇవేవీ కూడా, ఎస్సీ, ఎస్టీల మధ్య వున్న ఏ సమస్య పరిష్కారానికీ మరొక సమస్య పోటీ కాదు, కాకూడదు. పోటీ పెట్టజాలని, పెట్టకూడని, అడ్డుగా నిలపకూడని సమస్యలుగా ప్రభుత్వం, వర్గీకరణ వ్యతిరేకులు, సమాజమూ గుర్తించాలి. ప్రాధాన్యతలను బట్టి ఏ సమస్యకు ఆ సమస్యనే విడివిడిగా పరిష్కరించాలి. వర్గీకరణ లేకుండానే మెడికల్ సీట్ల భర్తీ, ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు జారీ కావడం... మాదిగలకు, మిగిలిన ఎస్సీ, ఎస్టీ తెగలకు మరింత అన్యాయం చేయడమే. రిజర్వేషన్ల వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యే వరకూ అన్ని రకాల ఉద్యోగాల నియామకాలను, అన్ని ఉన్నత విద్యా, వృత్తివిద్యా అడ్మిషన్ల ప్రవేశాలను భర్తీ చేయకూడదు. రిజర్వేషన్ల హేతుబద్ధీకరణలో జాప్యాన్ని నివారించి, రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లలో పంపిణీలో న్యాయం చేయడం ద్వారా ఎస్సీ, ఎస్టీలలో ఏకరూప అభివృద్ధికి తక్షణం చర్యలు తీసుకోవాలి.

# విమానాలకు బాంబు భయాలు

భారతీయ విమానాలకు ఒక్కసారిగా పెరిగిన బాంబు బెదిరింపు కాల్స్ మన వ్యవస్థలకు పెను సవాల్ విసురుతున్నాయి, మన సామర్థ్యానికి అగ్నిపరీక్ష పెడుతున్నాయి. వందకుపైగా బెదిరింపు కాల్స్‌తో పౌర విమానయానరంగం అప్పటికే వొణికిపోతుండగా, ఒక్క మంగళవారం నాడే మరో యాభై బెదిరింపులు కాల్స్ రావడంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. బాంబు బెదిరింపు కాల్స్ చేసినవారిని వదిలేది లేదని, జీవితఖైదు విధించేట్టుగా చట్టాలు చేస్తామని, వారిని జీవితంలో విమానం ఎక్కబోనివ్వమని పౌర విమానయానమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గట్టిగా బెదిరించినా ఈ ఉధృతి తగ్గలేదు. వారం రోజుల్లో మొత్తం 169 విమానాలకు బెదిరింపులు రావడమే కాక, దేశీయ సర్వీసులతో పాటు అంతర్జాతీయ నగరాలకు వెళ్ళే విమానాలకు కూడా అవి విస్తరించడం పెను సంక్షోభాన్ని సృష్టిస్తున్నది. ఒకపక్కన ఎఫ్ఐఆర్‌లు నమోదవుతున్నా, మెయిల్ ద్వారా హెచ్చరికలు వస్తున్నాయంటే, ఈ దుష్టచేష్టలకు పాల్పడేవారు బాగా తెగించారని అర్థం. ఒక పద్ధతి ప్రకారం సదరు శక్తులు ఈ బెదిరింపులకు పాల్పడుతున్నప్పటికీ, తేలికగా తీసుకొనే పరిస్థితి లేదు. చివరకు ఈ మెయిల్, సోషల్ మీడియా పోస్టుల్లో వచ్చే హెచ్చరికలకు విలువేమిటని కూడా ఊరుకోగలిగే అవకాశం లేదు. ఫలానా విమానంలో బాంబు ఉన్నదనో, దానికి ముప్పు ఉన్నదనో ఒక సమాచారం ఏ రూపంలో, ఎక్కడనుంచి అందినా దానిని నిశితంగా పరిశీలించాల్సిందే, విమానాన్ని క్షుణ్ణంగా గాలించి ఏ ప్రమాదమూ లేదని నిర్ధారించుకున్నాక ఎగరనివ్వాల్సిందే. ఈ కారణంగానే ఎగురుతున్న విమానాలను అర్ధంతరంగా దింపాల్సివచ్చింది, ఎగరాల్సినవాటిని గంటలపాటు నిలిపివేయాల్సివచ్చింది. ఒక కాల్ లేదా ఒక హెచ్చరిక సందేశంతో దేశంలోని దాదాపు ప్రతీ ఎయిర్‌లైన్స్‌నీ దుండగులు భయపెట్టారు, బెదిరించారు. సదరు సంస్థల వ్యవస్థలన్నీ తీవ్రంగా భయపడ్డాయి, హడావుడి పడ్డాయి, ఆర్థికంగానే కాదు, పలురకాలుగా ఇబ్బందిపడుతున్నాయి. చేపట్టవలసిన చర్యలన్నీ




పూర్తయితే కానీ విమానం కదిలేందుకు అవకాశం లేదు. ఈ బెదిరింపుల వెనుక ఉన్న వ్యక్తుల లేదా సంస్థల లక్ష్యం ఏమిటన్నది అటుంచితే, ఇంతటి దుర్మార్గానికి పాల్పడుతున్నవారిని జైల్లో పెడతామనో, రాబోయే రోజుల్లో విమానం ఎక్కబోనివ్వమనో హెచ్చరించినంత మాత్రాన ఫలితం ఉండబోదని ఇప్పటికే తేలిపోయింది. ప్రభుత్వ విభాగాలు అనేకం రంగంలోకి దిగాయి, దోషులను గుర్తించేందుకు యథాశక్తి ప్రయత్నిస్తున్నాయి. బెదిరింపు సందేశాలు పుట్టింది ఎక్కడో, ద్రోహులెవ్వరో కనిపెట్టడం వేరు, వారిని ఎక్కడనుంచో ఇక్కడకు పట్టుకురావడం వేరు. ఒప్పందాలు, అవగాహనలు లేని దేశాలతో, సంయుక్త విచారణకు సహకరించనివారితో వ్యవహరించడం మరీ కష్టం. అయితే, ఒక్కసారిగా ఉధృతమైన ఈ బెదిరింపు సందేశాల వెనుక ఉన్నది ఎవరో అల్లరిచిల్లర వ్యక్తులు కారని మాత్రం రూఢీగా చెప్పవచ్చు. వారు తమ లొకేషన్ కనిపెట్టలేని రీతిలో, ఎవరికీ చిక్కని అత్యాధునిక సాంకేతిక విధానాల్లో ఈ పాడుపనిచేస్తున్నందున మనదేశానికి హానిచేయాలన్న వారి కసి స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. ఖలిస్తానీ తీవ్రవాది గురుపథ్‌వంత్ సింగ్ పన్నూ ఎయిరిండియా విమానాలు లక్ష్యంగా చేసిన ప్రకటన, ఖలిస్తానీ శక్తులను వెనకేసుకొస్తున్నందుకు కెనడాతో పతాకస్థాయికి చేరిన వైరం ప్రస్తుత పరిణామాల నేపథ్యంగా చాలామందికి కనిపిస్తున్నది. ఒక్కో బెదిరింపు కాల్‌తో సదరు విమానయాన సంస్థకు మూడునుంచి నాలుగుకోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నదని అంచనా. ఇక, ప్రయాణీకులు అనుభవించిన ప్రాణభయం, మానసిక వేదన, ఇతరత్రా కష్టనష్టాలు వెలకట్టలేనివి. ఈ దుశ్చర్యకు పాల్పడుతున్నవారిని పట్టుకోవడం, శిక్షించడం ఎప్పటికైనా జరిగితీరాలి. ఎంతకాలం పట్టినా, ఎంత ఖర్చయినా సరే, ఆ ద్రోహులను వదిలిపెట్టకూడదు. భవిష్యత్తులో ఈ తరహా బెదిరింపుకాల్స్‌తో మనను ఎవరూ భయపెట్టలేని రీతిలో నిర్దిష్టమైన వ్యవస్థలను రూపొందించుకోవాలి. విమానాలను మరింత క్షుణ్ణంగా పరిశీలించి, భద్రంగా మార్చడం, ప్రయాణీకులను, వారి సామగ్రిని మరింత శ్రద్ధగా పరీక్షించడం, ఆయా వ్యవస్థలనూ, విధానాలను లోపరహితంగా తీర్చిదిద్దుకోవడం వంటివి చేయగలిగినప్పుడు, ఒక ఉత్తుత్తి బెదిరింపునకు వెంటనే ఉలిక్కిపడి విమానాన్ని నేలమీదకు దించేయాల్సిన అవసరం ఉండదు.

## వీఆర్వోలను తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు కసరత్తు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ
హైదరాబాద్:అక్టోబర్ 24
వీఆర్వో వ్యవస్థ పై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది,మళ్లీ వారిని తిగిరి విధుల్లోకి తీసుకునేందుకు కసరత్తు ప్రారంభించింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డీ, మీడియా ప్రతినిధులతో వీఆర్వోల అంశంపై మాట్లాడారు. గత ప్రభు త్వం వీఆర్వో వ్యవస్థను ధ్వంసం చేసిందని,అందుకే వీఆర్వో వ్యవస్థను మళ్లీ ఏర్పాటు చేయబోతున్నామని,వెల్లడించారు. మళ్లీ వారిని వీధుల్లోకి తీసుకునేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారులు నియమిస్తామని, తెలిపారు.ధరణి పోర్టల్ పేరును కూడా మార్చుతు న్నారని కీలక ప్రకటన చేశారు. ధరణి పేరుతో ఇష్టాను సారం దోచుకున్నవారిని తప్పకుండా జైలుకు పంపుతామని కీలక వ్యాఖ్యలు చేశారు.

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా సిరికొండ శ్రీను.



నేరేడుచర్ల ప్రజా స్వేచ్ఛ పత్రిక ప్రతినిధి :
నేరేడుచర్ల సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా సిరికొండ శ్రీను ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. బుధవారం మండలంలోని ముకుందాపురం గ్రామంలో జరిగిన ఆ పార్టీ మండల మహాసభలో రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముకుందాపురం గ్రామ శాఖ కార్యదర్శిగా డివైఎఫ్ఐ డివిజన్ నాయకునిగా, గ్రామ ఉపసర్పంచ్ గా, నీటి సంఘం ఉపాధ్యక్షునిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కొనసాగుతూ నేరేడుచర్ల మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా ఎన్నుకున్న కమిటీ సభ్యులను, ప్రతినిధులను, ప్రజలను కలుపుకొని మండలంలోని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# రేపు కేబినెట్ భేటీ...

- -అక్టోబర్ జీతంతో రెండు డీఏలు!
- -ప్రభుత్వం కసరత్తు
- -హైడ్రాకు చట్టబద్ధత
- -కొత్త రెవెన్యూ చట్టం
- -మూసీ ప్రక్షాళనపై చర్చ
- -రుణమాఫీ... రైతు భరోసా
- -వరద నష్టం... పంట బీమా
- -అసెంబ్లీ తేదీల ఖరారు
- -కేబినెట్ భేటీలో కీలకం

ప్రజా స్వేచ్ఛ
రాష్ట్రమంత్రివర్గ సమావేశానికి సర్వం సిద్ధమవుతోంది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 23న జరగాల్సి ఉండగా.. 26వ తేదీకి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. కొత్త ఆర్వోఆర్ చట్టంపై ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం నేపథ్యంలో ఆ శాఖ మంత్రి పొంగులేటి విదేశీ పర్యటనలో ఉన్న కారణంగా కేబినెట్ సమావేశం తేదీని మార్చారు. ఈ క్రమంలో ఈనెల 26న సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ మీటింగ్లో అసెంబ్లీ సమావేశాలతో పాటు హైడ్రా ఆర్డినెన్స్కు చట్టబద్ధత కల్పించడం, కొత్త రెవెన్యూ చట్టం, మూసీ బాధితుల అంశం, వరదనష్టం, రైతు భరోసా తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తున్నది. ఈ మేరకు వివరాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక కేబినెట్ ముగిసిన వెంటనే అసెంబ్లీ సమావేశాలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో పలు కీలక పథకాల అమలు, కొత్త పథకాలకు కావాల్సిన నిధులపై చర్చించనుంది. మరో వైపు హైడ్రా ఏర్పాటుకు కావాల్సిన నియమాలు, హైకోర్టు ఆదేశాలు, ప్రజలకు తలెత్తే ఇబ్బందుల ' విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కేబినెట్లో చర్చించనున్నారు. దీంతో పాటుగా మూసీ ప్రక్షాళనపై కూడా చర్చలు జరపనుంది మంత్రివర్గం. తాజాగా దక్షిణ కొరియాలో మంత్రులు, అధికారులు బృందం పర్యటిస్తున్నసంగతి తెలిసిందే. ఈ పర్యనటలో వెల్లడైన అంశాలపై కూడా కేబినెట్లో చర్చించే అవకాశాలున్నాయి. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు త్వరలోనే డీఏ పెంపుపై చర్చ జరగనుంది. త్వరలోనే ఉద్యోగులకు డీఏ అందించే



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

దిశగా ప్రభుత్వం ఇప్పటికే అడుగులు వేస్తోంది. ప్రభుత్వఉద్యోగులకు ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న డీఏల్లో రెండింటిని ప్రస్తుతం అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. దీపావళి కానుక గా నవంబరు 1న అందుకోబోయే అక్టోబర్ జీతంతోనే ఈ రెండు డీఏల మొత్తాలను కూడా కలిపి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఉద్యోగ జేఏసీ కీలక కార్యాచరణ ప్రకటించిన నేపథ్యంలో ఖచ్చితంగా రెండు పెండింగ్ డీ ఎ లను ప్రకటించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని సమాచారం. దీనిపై కేబినెట్ భేటీలో చర్చించి క్లారిటీ ఇవ్వనుంది. ఒక్కో డీఏకు ఎంత భారం పడుతుందని, రెండింటికి కలిపి అదనంగా ఎంత కేటాయించాల్సి వస్తుందనే లెక్కలను ప్రభుత్వం అంచనా వేస్తున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. 2022 జూలై నుంచి డీఏ (కరువు భత్యం)లు పెండింగ్ లో పడ్డాయి. ఈ కేబినెట్ భేటీలో కొత్త రెవెన్యూ చట్టానికి ఆమోదముద్ర వేయనున్నారు. ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకొచ్చేందుకు ఆమోదం తెలుపనున్నారు. హైడ్రాకు మరిన్ని అధికారాలు కల్పిస్తూ ఆర్డినెన్స్ లో సవరణలు చేస్తారని తెలిసింది. కొత్త ఆర్వోఆర్ చట్టంలో భాగంగా గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించనున్నారు. గ్రామ రెవెన్యూ అధికారి ఉద్యోగాల్లో వీఆర్వో, వీఆర్ఎలతో సగం పోస్టులు భర్తీ చేయాలని.. మిగతా సగం ఉద్యోగాలు కొత్త వారితో డైరెక్ట్ రిక్రూట్ మెంట్ పద్ధతిలో భర్తీ చేయాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఈ కొత్త పోస్టుల భర్తీకి కేబినెట్ భేటీలో ఆమోదముద్రవేయనున్నారు. హైడ్రా, కొత్త రెవెన్యూ బిల్లులను అసెంబ్లీ, కౌన్సిల్లో ప్రవేశ పెట్టి ఉభయ సభల ఆమోదం పొందాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆ రెండు డ్రాఫ్ట్ బిల్లులపైనా కేబినెట్ భేటీలో చర్చిస్తారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉండటంతో.. సమావేశాల తేదీల ఖరారుపైన సమా వేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటారని సమాచారం.

**-రుణమాఫీ పూర్తిపై...**

మరోవైపు, తెలంగాణలో రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణమాఫీని ప్రభుత్వం చేపట్టింది. అయితే, రూ.2 లక్షల కంటే ఎక్కువ మొత్తంలో ఉన్న రుణాలు ఇంకా మాఫీ కాలేదు. దీంతో వారికి దశల వారీగా మాఫీ చేయడానికి ప్రభుత్వం ఆలో చిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు కేబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంది. రైతుబంధు స్థానంలో రైతుభరోసాను ఆమోదించ నుంది. దీనికి సంబంధించిన అమలు, పరిమితులపై జిల్లాల వారీగా అభిప్రాయాల సేకరణ చేపట్టనుంది. ప్రస్తుతం వానా కాలం పంట ముగింపు దశకు చేరుతున్న క్రమంలో వెంటనే ఈ పథకాన్ని అమలు చేయాలని రేవంత్ ప్రభుత్వంపై ఒత్తిడి వస్తోంది. ఈ మేరకు పంటలు వేసిన వారికే సాయం చేస్తా మని ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. దీనిపై మంత్రి వర్గం చర్చించి నిర్ణయం తీసుకోనుంది. కేంద్ర ప్రభుత్వ పంటల బీమా పథకాన్ని రాష్ట్రంలోనూ అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు పంటలు తీవ్రంగా నష్టపోయాయి. గ్రామాలు పట్టణాలు అనే తేడాలేకుండా వరద ప్రభావిత ప్రజలు ముంపుతో భారీగా నష్టపోయారు. ఇప్పటికే రూ.10 వేల కోట్లకు పైగా నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ మేరకు కేంద్ర బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి జరిగిన నష్టాన్ని పరిశీలించింది.దీనిపై కేంద్రం ఉదారంగా సాయం చేయాలని మంత్రివర్గం తీర్మానం చేయనుంది. అదేవిధంగా ఇతర రాజకీయ అంశాలు,తాజా పరిణామాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.

## బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడిగా జానకి రామాచారి ఎన్నిక



గరిడేపల్లి ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి :
బీసీ సంక్షేమ సంఘం గరిడేపల్లి యువజన విభాగం అధ్యక్షుడిగా ఎల్బీనగర్ కు చెందిన తుంగతుర్తి జానకి రామాచారిని నియమిస్తున్నట్లు ఆ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. శుక్రవారం నాడు గరిడేపల్లి లో జరిగిన బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువజన సమగ్ర యువజన విధానం ప్రకటించాలని, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని సత్వరమే పూర్తిచేసి కొంతమేరకైనా నిరుద్యోగ సమస్యలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది బీసీ రుణాలకై దరఖాస్తు చేసుకుని ఉన్నారని వారందరికీ బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా ప్రభుత్వమే రుణాలు అందించి యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు. అలాగే ఎస్సీ,ఎస్ టి,బి సి,ఈ బి సి మైనారిటీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు తక్షణమే జీవో నెంబర్ 29 ని రద్దు చేయాలని జనాభా దామాషా ప్రకారం ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని, ఇంజనీరింగ్ పీజీ డిగ్రీ తదితర కాలేజీల కోసం బీసీ విద్యార్థులకు ఫీజులు మంజూరు చేయాలని ఈ స్కీము 2008వ సంవత్సరంలో పెట్టినట్టుగా యధాతథంగా అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం గరిడేపల్లి మండల అధ్యక్షుడు జానకి రామాచారి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి సుందరయ్య తునికి పాటి మల్లాచారి తునికి పాటి జగన్నాథ చారి పాల్గొన్నారు.

## అక్రమ బెల్ట్ షాప్ తొలగించాలని వినతి



జహీరాబాద్ ప్రజా స్వేచ్ఛ అక్టోబర్ 24
(సంగారెడ్డి జిల్లా) జహీరాబాద్ నియోజకవర్గ ము స్థానికంగా రైల్వే స్టేషన్ కు సమీపంలో బెల్ట్ షాప్ ఉండటం మూలన రైల్వే స్టేషన్ లో బాగా తాగి ప్రయాణికులను,అదే విదంగా సమీపం లో ఉన్న జనాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు అందుకని అట్టి బెల్ట్ షాప్ ను అక్కడి నుండి తరలించాలని ,అదే విదంగా పూర్ణ నుండి తిరుపతి బయలుదేరు ఎక్స్ ప్రెస్ రైల్ జహీరాబాద్ వద్ద ఆపాలని అలా ఆపితే జహీరాబాద్ చుట్టు ప్రకల ఉన్న గ్రామంలో తిరుమల భక్తులకు సౌకర్యం ఉంటుందని ,అదే విదంగా నిత్యం ఎన్నో పనులమీద బీదర్ ప్రయాణం చెయ్యడానికి వీలు ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ భరతేజ్ కుమార్ జైన్ కు వినతి పత్రం అందించిన జహీరాబాద్ ప్రాంత వసూలు రాములు నేత (మాజీ కౌన్సిలర్),ప్రముఖ కవి డా.పెద్దగొల్ల నారాయణ,మొహమ్మద్ ఫహీం(జయ విజ్ఞాన పట్టణ అధ్యక్షుడు) తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణ సర్వేను వీలైనంత వేగంగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్.**



జగిత్యాల ప్రతినిధి, ప్రజా స్వేచ్ఛ
జాతీయ రహదారి 63 నిర్మాణం కోసం చేస్తున్న భూ సేకరణ పనులను అధికారులు సమన్వయంతో వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. గురువారం రోజున బుగ్గారం మండలంలో జాతీయ రహదారుల అథారిటీ అధికారులు చేస్తున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని, రోడ్డు నిర్మాణంలో రైతులు, ప్రజలు ఇబ్బంది పడకుండా చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి నిర్మాణంలో కోల్పోతున్న భూమి, ఇండ్లు, కట్టడాలు, చెట్లు, బో ర్లు, పైపులైన్లు, ఇతర నిర్మాణాలను పరిశీలించి, వాటికి చెల్లించాల్సిన నష్ట పరిహారం అంచనా విలువల నివేదికలు తయారు చేయుటకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కలిసి చేయాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన సర్వేలో భూములు కోల్పోతున్న వారు తెలిపిన అభ్యంతరాలను పరిగణంలోకి తీసుకొని భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎదుర్కోవడం, అనుసరించాల్సిన విధానాలను వివరించారు కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్, సర్వే, రెవెన్యూ, ఫారెస్ట్, హార్టి కల్చర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అద్దెకు ఆర్టీసీ బస్సులు: డిపో మేనేజర్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 24 ప్రజా స్వేచ్ఛ
వివాహాది శుభకార్యాలకు ఆర్టీసీ మియాపూర్– 2 డిపో నుంచి బస్సులను అద్దెకు ఇవ్వనున్నట్లు మేనేజర్ వెంకటేశం ఓ ప్రకటనలో తెలిపారు. మియాపూర్, బాచుపల్లి, గండిమైసమ్మ, నిజాంపేట్, పటాన్చెరు, బీహెచ్ఎల్, రామచంద్రాపురం తదితర ప్రాంతవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 35 మంది ప్రయాణికులుంటే ఇళ్ల వద్దకే బస్సులు పంపిస్తామన్నారు. వివరాలకు 8008336063, 9059162162, 8008430202 నంబర్లలో సంప్రదించాలన్నారు.

# బిజెపి ముసుగులో అక్రమాలకు పాల్పడుతున్న.





**-వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి..**

**-మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్**

మెదక్ జిల్లా ప్రజా స్వేచ్ఛ

కొల్చారం మండలం రాంపూర్ మాజీ సర్పంచ్ సామల యాదగిరి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ లో మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. రాంపూర్ మాజీ సర్పంచ్ సామల యాదగిరి గ్రామానికి మంజూరైన బస్తీ దావకాన నిర్మాణాన్ని తన ఇంటికి సమీపంలో ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నారన్న కారణంతో కావాలని అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. గురువారం మెదక్ పర్యటనకు వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ దృష్టికి రాంపూర్ బస్తీ దవఖాన నిర్మాణం విషయం తీసుకెళ్లి వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని మండలంలోని వివిధ గ్రామాలకు పలు



అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ కోసం నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకులు రాంపూర్ లో వినతి పత్రం సమర్పించాలని మంత్రి వెళ్లగానే యాదగిరి కాంగ్రెస్ నాయకుల పై దాడికి ప్రయత్నించాడన్నారు. కాంగ్రెస్ నాయకులపై అకారణంగా దూషిస్తూ దాడికి పాల్పడిన యాదగిరి ఆయన భార్య మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మమత లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు యాదగిరి ఆయన భార్యపై కొల్చారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు రాంపూర్ లో బస్తీ దవకాన నిర్మాణం పనులు శుక్రవారం ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో రాంపూర్ మాజీ సర్పంచ్లు రామ్ రెడ్డి వెంకటేశం, విట్టల్ రెడ్డి, కాంగ్రెస్ సేవాలాల్ జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి అనిల్ తుక్కాపూర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం సంగాయిపేట మాజీ సర్పంచ్ బద్య నాయక్, గౌడ సంఘం జిల్లా నాయకులు వెంకట్ గౌడ్, నాయకులు ఆగం గౌడ్, బండి మల్లేశం, మధుసూదన్ రెడ్డి, అశోక్, సత్యనారాయణ , రాంపూర్ సొసైటీ డైరెక్టర్ యాదగిరి, రాంపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నెల్లి రాజు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జంగిటి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుబ్లోడు గ్రామాన్ని సందర్శించిన

**ఐఏఎస్,ఐపీఎస్ శిక్షణ బృందం**






ప్రజా స్వేచ్ఛ పాలేరు ఆర్సీ:

తిరుమలాయపాలెం మండలం సుబ్లోడు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోస్టాఫీసు మరియు బ్యాంకు లను గురువారం శిక్షణా ఐఏఎస్ ,ఐపిఎస్ లు సందర్శించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జనన,మరణ, వివాహ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రక్త పరీక్షలు, మందులు పంపిణీ,ఇన్ పేషంట్ వార్డులో పర్యటించి అక్కడి సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోస్టల్ శాఖ కార్యాలయం నందు అందుబాటులో ఉన్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు.తదుపరి ఏపిజివిబి బ్యాంక్ నందు ఖాతాలు, లోన్స్ వివరాలను బ్రాంచి మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ కె.నరసింహారావు, పి.హెచ్.సి.వైద్యురాలు వసుంధర, ఉపాధి హామీ ఏపిఓ కె.నరసింహారావు, పంచాయతీ కార్యదర్శులు కిరణ్, బి.సురేష్, ఐకెపి సిసి బి.నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్నటువంటి సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ సమస్యను వెంటనే పూర్తి చేయాలి

**-సిపిఐ డిమాండ్**



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్రామ శాఖ సమావేశం కామ్రేడ్ పగిడి వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ హాజరై మాట్లాడుతూ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లను వెంటనే పూర్తిచేయాలని అండర్ డ్రైనేజీలు లేక మురుగు నీరు అంత రోడ్డుపయికి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, అకాల వర్షాల కారణంగా బజార్లు నీటి గుంతల మయమయి దోమలు ఈగలతో గ్రామాలలో ప్రజలకు వైరల్ విష జ్వరాలు వెదజల్లుతున్నాయి వెంటనే బ్లీచింగ్ పౌడర్,దోమల మందు,గడ్డి మందులు పిచికారి చెయ్యాలి వీధి దీపాలను ఎప్పటికప్పుడు వేయించాలని ఆయన అన్నారు. ప్రత్యేక అధికారులు వెంటనే గ్రామాలను సందర్శించాలి వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మేడి దేవేందర్ సిపిఐ మండల సమితి సభ్యులు సుద్దాల సాయికుమార్ బుర్ర మల్లేశం సిపిఐ సీనియర్ నాయకులు జక్కుల లక్ష్మయ్య చిలకమర్రి నారాయణ గుడ్డేటి ఐలయ్య గుడ్డటి యాదయ్య గోగు రమేష్ సంఫీ కృష్ణ నూకల ఉదేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులపై దాడికి యత్నించిన ఇసుక మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలి.

**-తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్.**

**-తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన.**



తొర్రూరు అక్టోబర్ 24 ( ప్రజా స్వేచ్ఛ

నెల్లికుదురు మండల రెవెన్యూ అధికారులపై దాడికి యత్నించిన ఇసుక మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం తొర్రూరు తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు కార్యాలయ సిబ్బంది నెల్లికుదురు రెవెన్యూ అధికారులపై దాడికి యత్నించిన విషయంపై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని సమాచారం మేరకు నెల్లికుదురు తహసిల్దార్ తన సిబ్బందితో కలిసి తనిఖీలకు వెళ్ళగా ఆకీరు వాగు నుండి అక్రమ ఇసుక రవాణా తరలిస్తున్న ట్రాక్టర్ ను అడ్డుకోగా... అక్రమ ఇసుక మాఫియా చేస్తున్న వారు తాసిల్దార్ రాజు మరియు సిబ్బందిపై ఇష్టం వచ్చిన బూతులు తిడుతూ దాడికి యత్నించిన ఘటనను ఖండిస్తున్నామని... ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిపై మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎండి బషీర్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ రెడ్డి, ఏఎస్ఓ చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది దూగుంట్ల శ్రీనివాసరావు, నర్మద, జ్యోతి, వనిత, ప్రసన్న, సందీప్, యశ్వంత్, రమేష్, సుధాకర్, జానీ, రవి, ధరణి ఆపరేటర్ ప్రశాంత్, మీసేవ నిర్వాహకులు మూల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమైక్యతకు నిదర్శనం సకల ఉద్యోగుల సమారాధన...

**విజయవంతం చేయాలి...**

**మెడికల్ సుపరింటెండెంట్ డాక్టర్ కృపాఉష...**





ప్రజా స్వేచ్ఛ /పాలేరు ఆర్సీ:

సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించే వనసమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిజివివిపి హాస్పిటల్ మెడికల్ సుపరింటెండెంట్ డాక్టర్ కృపాఉష కోరారు. గురువారం తిరుమలాయపాలెం టి జి వి వి పి హాస్పిటల్ లో నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం లో భాగంగా నిర్వహించే వనసమారాధన కార్యక్రమానికి సంబందించిన గోడపత్రిక కరపత్రాన్ని మెడికల్ సూపరింటెండెట్ కృపాఉష ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సూపరింటెండెట్ మాట్లాడుతూ ఐక్యతకు మారుపేరుగా జరిగే ఈ కార్యక్రమంలో ప్రతీ ఉద్యిగి పాల్గొని సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని చాటిచెప్పాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యకమంలో డాక్టర్ అమర్ సింగ్, డాక్టర్ ఎం నాగేశ్వరరావు, డాక్టర్ రాజకుమార్, టి ఎన్ జి ఒక ఎస్ నాయకులు జడ్ ఎస్ జయపాల్,బుసా చంద్రశేఖర్,బిట్టా ప్రవీణ్,హెడ్ నర్స్ దయమణి,విజయలక్ష్మి, రాజేశ్వరి, ల్యాబ్ ఇంచార్జ్ వి వీరయ్య,రేడియో గ్రాఫర్ ఎం చంద్రశేఖర్,కొప్పుల దిలీప్, దూప్సింగ్,స్టాఫ్ నర్స్ లు స్వర్ణలత,ఝాన్సీ,ఫార్మాసిస్ట్ సుధాకర్.ఎం పి డి ఓ,తహసీల్దార్, పోలీస్ స్టేషన్ ,ఆర్ ఐ ఏ లక్ష్మన్,వీరయ్య, సహాయకురాలు లాహిరి, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు వార్తలు రాసిన విలేకర పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.

**-సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేస్తున్న యువకులపై తప్పుడు వాడుతారు రాయడం సరికాదు.**




మెదక్ జిల్లా( ప్రజా స్వేచ్ఛ

సొంత నిధులతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న యువకుడిపై తప్పుడు వార్తలు రాస్తున్న విలేకరులపై చర్యలు తీసుకోవాలని ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మన్నె సాయిచరణ్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 100 మంది యువకులు గురువారం కొల్చారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మండలంలో ని సంగాయిపేట గ్రామానికి చెందిన మన్నె సాయి చరణ్ ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ ఏర్పాటుచేసి మండలంలోని వివిధ గ్రామాల లో ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా సహాయం అందించడంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ కోసం కుల మతాలకు అతీతంగా సొంత నిధులు ఖర్చు చేస్తున్న 23 సంవత్సరాల యువకుడు పై లేని వాళ్ళని ఆరోపణలు చేస్తూ వార్తలు రాయడం యూట్యూబ్ లలో పెట్టడం పై యువకుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎం ఎస్ ఆర్ యువసేన వ్యవస్థాపకులు మన్నే సాయి చరణ్ కొల్చారం పోలీస్ స్టేషన్ లో ఎస్సై మహమ్మద్ గౌస్ కు ఫిర్యాదు చేశారు. అసత్య ఆరోపణలు ప్రచురించి తన పేరు ప్రతిష్ట లు బంగారం కలిగించి పరువు నష్టం కలిగించిన విలేకరులపై సంస్థలపై చట్టపరంగా చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ యువసేన సభ్యులు నందు లక్ష్మణ్ రాజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బిజినెస్

## మైక్రోసాఫ్ట్‌లో డైవర్సిటీ రిస్క్..
## ఎక్కువ మంది రాజీనామా చేస్తున్నది వారే..?



గ్లోబల్ సాఫ్ట్ వేర్ సంస్థ మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల రాజీనామాలు పెరుగుతున్నాయి. కొందరు ఉద్యోగులు స్వచ్ఛందంగా రాజీనామా చేస్తే, మరి కొందరిని యాజమాన్యమే తొలగిస్తున్నట్లు కంపెనీ డైవర్సిటీ అండ్ ఇంక్లూజన్ నివేదికలో వెల్లడయింది. ముఖ్యంగా మహిళలు, నల్ల జాతీయులు, లాటిన్ అమెరికన్లు కంపెనీ నుంచి వెళ్లిపోతున్నారని ఈ నివేదిక గుర్తించింది. గత జూన్ నాటికి కంపెనీలో రాజీనామా చేసిన ఉద్యోగుల్లో 32.7 శాతం మంది మహిళలే ఉన్నారు. 2023లో ఇది 31 శాతమే. ఇక నల్ల జాతీయుల రాజీనామాలు 8.7 నుంచి 10 శాతానికి, లాటిన్ అమెరికా దేశాల నిపుణుల రాజీనామాలు ఎనిమిది నుంచి 9.8 శాతానికి పెరిగినట్లు నిర్ధారించింది. ఇతర సాఫ్ట్ వేర్ సంస్థలు తమ ఉద్యోగులను తీసుకోవడం, ఆన్ లైన్ రిటైల్ వ్యాపారంలోకి మారడం వంటి కారణాలతో ఉద్యోగుల రాజీనామాలు పెరిగాయని మైక్రోసాఫ్ట్ భావిస్తున్నది. అయితే తమ సంస్థలో ప్రాతినిధ్యం లేని విభిన్న వర్గాల వారి నియామకం కొనసాగిస్తామని మైక్రోసాఫ్ట్ డైవర్సిటీ ఆఫీసర్ లిండ్సే రే మైక్ ఇంటైర్ తెలిపారు. అలా నియమించుకున్న వారికి మెంటర్లను ఏర్పాటు చేసి కెరీర్ అవకాశాలు ఇవ్వడం వల్లే వారు నమ్మకంతో మైక్రో సాఫ్ట్‌లో కొనసాగుతారన్నారు. మైక్రోసాఫ్ట్ ఆధ్వర్యంలోని క్లౌడ్ కంప్యూటింగ్ డేటా సెంటర్ల ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని, నియామకాల్లో వైవిధ్యం విస్తరించాల్సి ఉందన్నారు. వైవిధ్య భరితమైన నియామకాలు మైక్రోసాఫ్ట్ సంస్థకు ఎంతో కీలకం అని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఉత్పత్తుల్లో సేవలందించే వారిలో జాతి, లింగ, ఇతర వివక్షలకు చోటు లేకుండా ముందుకు సాగాల్సి ఉందన్నారు.

### స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ధర పెంచేసింది

**– జొమాటో బాటలో పెంపు**



**న్యూఢిల్లీ :** జొమాటో బాటలోనే స్విగ్గీ కూడా తన ప్లాట్‌ఫామ్ ధరను పెంచింది. ప్రతి ఆర్డర్‌పైనా రూ.10 చొప్పున వసూలు చేయాలని నిర్ణయించింది. ఇంతక్రితం ఇది రూ.7గా ఉంది. పెంచిన ధరలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయని స్పష్టం అవుతోంది. హైదరాబాద్‌లోని ఆర్డర్లపై రూ.10కి పెంచినట్టు బిల్లింగ్‌లో చేర్చింది.

### భారత మార్కెట్లోకి బిస్‌సెల్ బ్రాండ్

BISSELL®

న్యూఢిల్లీ : ఫ్లోర్‌కేర్ ఉత్పత్తుల అంతర్జాతీయ దిగ్గజం బిస్‌సెల్ భారత మార్కెట్లోకి ప్రవేశించినట్లు ప్రకటించింది. అమెరికాకు చెందిన ఈ కంపెనీ 148 ఏళ్లుగా క్లీనింగ్ సొల్యూషన్స్‌లో ఉంది. భారత్‌లో సమగ్ర పంపిణీ, సపోర్టు సేవలను అందించడానికి బిస్‌సెల్‌తో తాము భాగస్వామ్యం కుదర్చుకున్నట్లు ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ కవిటాక్ తెలిపింది.

## స్వల్పంగా తగ్గిన బంగారం.. వెండి ధరలు..




బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. గురువారం దేశ రాజధానిలో తులం బంగారం (24 క్యారట్లు) ధర రూ.300 తగ్గి రూ.81,200కు పడిపోయింది. బంగారానికి జ్యువెల్లరీ వ్యాపారుల నుంచి డిమాండ్ తగ్గిందని బులియన్ వర్గాలు అంటున్నాయి. ఈ వారం తులం బంగారం (24 క్యారట్స్) రూ.81,500లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. మరోవైపు కిలో వెండి ధర గురువారం రూ.1000 తగ్గి రూ.1.01 లక్షలకు చేరుకున్నది. 99.5 శాతం స్వచ్ఛత గల తులం బంగారం రూ.300 తగ్గి రూ.80,800 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్స్ తులం ధర రూ.549 వృద్ధి చెంది 78,361 వద్ద నిలిచింది. బుధవారం రూ.78,919 వద్ద నిలిచింది. అంతర్జాతీయంగా కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ లో ఔన్స్ బంగారం ధర 0.73 శాతం పుంజుకుని 2749.30 డాలర్లు పలికింది. ఔన్స్ వెండి ఫ్యూచర్స్ ధర 1.72 శాతం పెరిగి 34.42 డాలర్లకు చేరుకున్నది.

## బౌలింగ్‌లో సత్తా చాటిన టీమిండియా

## స్పోర్ట్స్

**రేండో టెస్ట్‌లో టీమిండియా ఆధిపత్యం**
**న్యూజిలాండ్ 259 ఆలౌట్.. భారత్ 16/1**




న్యూజిలాండ్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా ఆధిపత్యం చెలాయిస్తోంది. గురువారం పుణె వేదికగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో ముందుగా బౌలింగ్‌లో సత్తా చాటిన టీమిండియా.. అనంతరం ఆచితూచి బ్యాటింగ్ చేసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 11 ఓవర్లలో వికెట్ నష్టానికి 16 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(0) డకౌటవ్వగా.. యశస్వి జైస్వాల్(6 బ్యాటింగ్), శుభ్‌మన్ గిల్(10 బ్యాటింగ్) మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు. న్యూజిలాండ్ బౌలర్లలో టీమ్ సౌథీ ఓ వికెట్ తీసాడు. అంతకుముందు న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 79.1 ఓవర్లలో 259 పరుగులకు ఆలౌటైంది.డెవాన్ కాన్వే(141 బంతుల్లో 11 ఫోర్లతో 76), రచిన్ రవీంద్ర(105 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 65) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మిచెల్ సాంట్నర్(51 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 33) పర్వాలేదనిపించాడు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్(7/59), రవిచంద్రన్ అశ్విన్(3/64) కివీస్ పతనాన్ని శాసించారు. 147 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే ఇన్నింగ్స్ ఆఫ్ స్పిన్నర్లే 10 వికెట్లు తీయడం ఇదే తొలిసారి.టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌ను ఓపెనర్లు టామ్ లాథమ్(15), డెవాన్ కాన్వే నిదానంగా నడిపించారు. భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచిన ఈ జోడీని అశ్విన్ విడదీసాడు. తన తొలి ఓవర్‌లోనే టామ్ లాథమ్(15) వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. క్రీజులోకి వచ్చిన విల్ యంగ్ కూడా జిడ్డు బ్యాటింగ్‌తో కాన్వేకు అండగా నిలిచాడు. అతన్ని అశ్విన్ కీపర్ క్యాచ్‌గా బోల్తా కొట్టించాడు. ఈ వికెట్ విషయంలో ముందుగా అంపైర్ నాటౌట్ ఇచ్చాడు. కానీ షార్ట్ లెగ్‌లో ఫీల్డింగ్ చేసిన సర్ఫరాజ్ ఖాన్.. రోహిత్ శర్మతో పట్టుబట్టి రివ్యూ తీసుకున్నాడు. రిప్లేలో బంతి బ్యాట్‌కు తాకినట్లు తేలడంతో విల్ యంగ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. క్రీజులోకి రచిన్ రవీంద్ర రాగా.. న్యూజిలాండ్ 92/2 లంచ్‌బ్రేక్‌కు వెళ్లింది.సెకండ్ సెషన్‌లో డెవాన్ కాన్వే 109 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రచిన్‌తో కలిసి ఆచితూచి ఆడిన అతను సెంచరీ దిశగా మారాడు. క్రీజులోప్రమాదకరంగా మారిన ఈ జోడీని అశ్విన్ విడదీసాడు. కాన్వేను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 62 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కాన్వే ఔటైనా.. టామ్ బ్లండెల్‌తో కలిసి డారిల్ మిచెల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. 83 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 59 పరుగుల భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని వాషింగ్టన్ సుందర్ విడదీసాడు. స్టన్నింగ్ డెలివరీతో రచిన్ రవీంద్రను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఈ వికెట్ న్యూజిలాండ్ పతనాన్ని శాసించింది. టామ్ బ్లండెల్‌ను కూడా ఇదే తరహాలో సుందర్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో న్యూజిలాండ్ 201/5 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. చివరి సెషన్‌లోనూ వాషింగ్టన్ సుందర్ చెలరేగాడు. డారిల్ మిచెల్(18), టామ్ బ్లండెల్(3), గ్లేన్ ఫిలిప్స్(9), మిచెల్ సాంట్నర్(33), టీమ్ సౌథీ, ఆజామ్ పటేల్‌లను పెవిలియన్ చేర్చి న్యూజిలాండ్‌ను తక్కువ స్కోర్‌కే పరిమితం చేశాడు. కాగా వాషింగ్టన్ సుందర్ వికెట్ల వేటను ప్రారంభించాడు. మిగిలిన అన్ని వికెట్లను తన ఖాతాలోనే వేసుకుని కెరీర్‌లో ఉత్తమ గణాంకాలు అందుకున్నాడు. సుందర్ సాధించిన ఏడు వికెట్లలో అయిదు బౌల్డ్ చేయడంతోనే సాధించాడు. బంతిని గింగరాలు తిప్పుతూ న్యూజిలాండ్ బ్యాటర్లను బోల్తాకొట్టించాడు. అయితే ఇద్దరు కలిసి కివీస్ 10 వికెట్లు తీసిన అశ్విన్-సుందర్.. అరుదైన ఘనతలు సాధించారు. టెస్టుల్లో ఓ ఇన్నింగ్స్‌లో అన్ని వికెట్లను పడగొట్టిన తొలి కుడిచేతి వాటం ఆఫ్ స్పిన్నర్ల భారత జోడీగా సుందర్ - అశ్విన్ రికార్డు సాధించారు. 92 ఏళ్ల భారత టెస్టు క్రికెట్ చరిత్రలో అంతకుముందు వరకు ఓ ఇన్నింగ్స్‌లో పది వికెట్లను కుడిచేతి వాటం ఆఫ్ స్పిన్నర్లే తీయలేదు. ఈ ఆల్‌టైమ్ రికార్డును యాష్-వాషింగ్టన్ నెలకొల్పారు. కాగా, భారత్ గడ్డపై టెస్టుల్లో తొలి రోజు మొదటి ఇన్నింగ్స్‌లో పది వికెట్లు స్పిన్నర్లే తీయడం ఇది ఆరోసారి. ఈ ఘనతను అంతకంటే ముందు భారత్ నాలుగు సార్లు సాధించగా, ఇంగ్లండ్ ఒక్కసారి సాధించింది. ఇదే ఏడాది ధర్మశాల వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో భారత్ స్పిన్నర్లు తొలి రోజు పది వికెట్లు పడగొట్టాడు. అలాగే 1973లో (వర్సెస్ ఇంగ్లండ్), 1964లో (వర్సెస్ ఆస్ట్రేలియాపై), 1956లో (వర్సెస్ ఆస్ట్రేలియా) తీశారు. 1952లో భారత్‌పై ఇంగ్లండ్ స్పిన్లర్లు ఈ ఘతన సాధించారు.

### టెస్టుల్లో మరో మైలురాయిని అందుకున్న అశ్విన్




భారత క్రికెట్ జట్టు వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇప్పుడు టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన ఏడో బౌలర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్ క్రికెట్ జట్టుతో పుణెలో జరుగుతున్న రెండో టెస్టు సిరీస్‌లో అతను ఈ రికార్డును సాధించాడు. దీంతో పాటు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) చరిత్రలో కూడా అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్‌పై మూడో వికెట్ తీసిన అశ్విన్ ఈ మైలురాయిని సాధించాడు. అశ్విన్ దింతో ఆస్ట్రేలియా దిగ్గజం నాథన్ లియాన్ (530)ను అధిగమించి ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక టెస్టు వికెట్లు తీసిన ఏడో బౌలర్‌గా నిలిచాడు. సుదీర్ఘమైన టెస్ట్ ఫార్మాట్‌లో ముత్తయ్య మురళీధరన్ (800), షేన్ వార్న్ (708), జేమ్స్ అండర్సన్ (704), అనిల్ కుంబ్లే (619), స్టువర్ట్ బ్రాడ్ (604), గ్లెన్ మెక్‌గ్రాత్ (563) మాత్రమే అశ్విన్ కంటే ఎక్కువ వికెట్లు తీశారు. ఇక మరోవైపు అశ్విన్ డబ్ల్యూటీసీ మూడు రౌండ్స్ లో కలిపి మొత్తం 39 మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను దాదాపు 20 సగటుతో 189 వికెట్లు పడగొట్టాడు.ఈ లిస్ట్ లో అశ్విన్ తర్వాత ఆస్ట్రేలియా స్పిన్నర్ 43 టెస్టుల్లో 26.70 సగటుతో 187 వికెట్లు పడగొట్టాడు. ఈ జాబితాలో 22.81 సగటుతో 175 వికెట్లు పడగొట్టిన ఆస్ట్రేలియా ఆటగాడు పాట్ కమిన్స్ మూడో స్థానంలో ఉన్నాడు. అయితే, అశ్విన్ మినహా మరే భారత బౌలర్ కూడా 150 వికెట్లను అందుకోలేకపోయారు. ఇక ప్రస్తుతం జరుగుతున్న టీమిండియా, న్యూజిలాండ్ రెండో టెస్ట్ మ్యాచ్ లో 4 వికెట్లు కోల్పోయి 198 పరుగులతో ఆడుతోంది.

# నిత్యం కార్యకర్తలతోటే ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా.

**-ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**



ప్రజా స్వేచ్ఛ-నర్సింహులపేట

నిత్యం కార్యకర్తలు కార్యకర్తలతోటే ఉంటూ మీయొక్క వర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం నర్సింహులపేట మండల కేంద్రంలో శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపంలో కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు.కొత్త పాత లేకుండా కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్క గ్రామాలలో సర్పంచ్, ఎంపీటీసీ, వార్డ్ మెంబర్స్ అందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తలు పార్టీలో చురుకుగా చాకచక్యంగా పనిచేయాలని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఉండబడిన ప్రతి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండాను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగురవేయాలని తెలిపారు. ఇందులో భాగంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ గాని వెంకన్న, తోట సురేష్,ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రు నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు,ఎండీ. మహబూబ్ ఖాన్, చల్ల మధుకర్ రెడ్డి, కడుదుల రామకృష్ణ శ్రీనివాస్ రావు అలవాల శ్రీను, దోమల యాదగిరి , ఉప్పలయ్య, యూత్





సభ్యులు చిర్ర సతీష్, పొన్నం శ్రీకాంత్, కాస యాకయ్య,నిమ్మల శ్రీను యువకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం మాట ఇచ్చాడు సాయంత్రానికి నెరవేర్చాడు

**కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగంధర్**

ప్రజా స్వేచ్ఛ /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :





బుధవారం ఉదయం గవర్నమెంట్ హాస్పటల్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు కాంగ్రెస్ యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ సందర్శించి సమస్యలపై డాక్టర్లను ఆరా తీయగా “సిటీ స్కాన్” పని చేయకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారని యుగంధర్ కి దృష్టికి తీసుకు రావడం జరిగింది. వెంటనే స్పందించి సాయంత్రం వరకు టెక్నికల్ టీం తో మాట్లాడి స్వీటీ స్కాన్ మిషన్ రిపేరు చేయించి అందుబాటులోకి తెచ్చారు. అంతే కాకుండా హాస్పిటల్లో అన్ని ఐ సి యు విభాగాల్లో ఏసి లు పని చేయడం లేదని సిబ్బంది యుగంధర్ దృష్టికి తీసుకు రావడంతో వారం రోజుల్లో అన్ని ఐసీయూ విభాగాలకు ఏసీ లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.అడగగానే మానవతా దృక్పథంతో స్పందించి సహాయం చేసిన తుమ్మల యుగంధర్ కి హాస్పటల్ సిబ్బంది,రోగులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట

ప్రజా స్వేచ్ఛ /కురవి:



కొరివి మండలం రామచంద్రపురం గ్రామంలో గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పోలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యుత్ శాఖ డీఈ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ అధిక లోడు ఉన్న మీటర్లను తొలగించాలని తెలిపాడు.రైతులు నాణ్యమైన వైర్లను వినియోగించాలని, మోటారు కెపాసిటీ లను బిగించుకోవాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన షేక్ ఖాసిం సాహెబ్ ని అభినందించిన సామినేని ఉదయభాను

ప్రజా స్వేచ్ఛ /ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో ఎన్టీఆర్ జిల్లా :




జగ్గయ్యపేట మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాసిం సాహెబ్ తమిళనాడు రాష్ట్రం లోని అన్నామలై విశ్వవిద్యాలయం నుండి గురువారం నాడు జరిగిన 86వ స్నాతకోత్సవం నందు తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు.ఈ సందర్భంగా షేక్ ఖాసిం సాహెబ్ ని హైదరాబాద్ లోని స్వగృహానికి ఆహ్వానించి డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ప్రస్తుతం హైదరాబాద్ లోని శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. డాక్టరేట్ పొందిన షేక్ ఖాసిం సాహెబ్ ను మాజీ కౌన్సిలర్ చారుగుండ్ల కొండా కూడా అభినందించారు.

## ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

**అన్నమయ్య జిల్లా మదనపల్లె**


ప్రజా స్వేచ్ఛ /ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో



ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన బుధవారం రాత్రి అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలంలో జరిగింది. తలుక ఎస్సై హరిహర ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని కోళ్ల పెళ్ళి గ్రామం జగన్ కాలనీలో కాపురం ఉంటున్న వై స్వాతి(35) భర్తకు ఏడబాటుగా ఉంటూ జగన్ కాలనీలో అద్దె ఇంటిలో ఉంటుంది. కూలి పనులు చేసుకుంటూ తన ఇద్దరి పిల్లలను పోషించుకుంటుంది. భర్తతో ఏడబాటు, ఇంట్లో ఆర్థిక సమస్యల కారణంగా బాదుగ ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు కఠిన స్థలం వద్దకు చేరుకునే మృతదేహాన్ని పరిశీలించి, పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం

# ఎల్ హెచ్ పి ఎస్(నంగారభేరి) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఆంగోత్ చందులాల్

**-నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు మూడావత్ రాంబల్ నాయక్**



ప్రజా స్వేచ్ఛ -డోర్నకల్ ఆర్సి

లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఆంగోత్ చందూలాల్ ని రాష్ట్ర అధ్యక్షుడు ముడావత్ రాంబల్ నాయక్ ప్రకటించారు. గురువారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. మహబూబాబాద్ జిల్లా, చిన్న గూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామం, ధూమ్డా తండాకు చెందిన, ఆంగోత్ చందులాల్, తెలంగాణ ఉద్యమం తో పాటు విద్యా రంగ సమస్యల పై,సామాజిక ఉద్యమంలో ముందుండి పోరాటం చేస్తూ, గిరిజన హక్కులకై పోరాటం చేస్తున్న అంగోత్ చందూలాల్ నీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా నియామకం చేశామని రాష్ట్ర అధ్యక్షుడు ముడావత్ రాంబల్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ మాట్లాడుతూ... నా ఎన్నికకు సహకరించిన ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తేజవత్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరినాయక్, ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ బోడ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్ నాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు. నూతన అధ్యక్షులు చందులాల్ మాట్లాడుతూ 1997 లో ఏర్పడిన లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక సంఘంలో పనిచేయడం సంతోషంగా ఉందని, లంబాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పై పోరాటానికి భవిష్యత్తులో నిర్మాణాత్మక పాత్ర పోషిస్తానని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని స్థాయిలలో కమిటీలు పూర్తి చేయటం కొరకు కృషి చేస్తానని, సంఘంలో జాతి కోసం చురుగ్గా పనిచేసేవారు స్వచ్ఛందంగా ముందుకొస్తే వారికి బాధ్యతలు ఆయా స్థాయిలలో ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.



# సికింద్రాబాద్ రైల్ నిలయంలో అధికారులు ఎంపీలు,మంత్రుల భేటీ

**-ఉభయ జిల్లాలకు చెందిన పలు రైల్వే సమస్యలపై చర్చ**





ప్రజా స్వేచ్ఛ /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:

సికింద్రాబాద్ రైల్ నిలయంలో అధికారులు మంత్రులు ఎంపీలు భేటీ అయ్యారు. రైలు నిలయం లో జరిగిన సౌత్ సెంట్రల్ రైల్వే రైల్వే అధికారులు,పార్లమెంట్ సభ్యులతో జరిగిన సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి పాల్గొన్నారు.రఘురాం రెడ్డి తమ పార్లమెంట్ పరిధిలోని ఉభయ జిల్లాలకి చెందిన పలు రైల్వే సమస్యలపై అధికారులతో చర్చించారు ముఖ్యంగా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రతిపాదించిన డోర్నకల్ టు మిర్యాలగూడ రైల్వే లైన్ మరియు డోర్నకల్ టు గద్వాల రైల్వే లైన్ ఖమ్మం జిల్లా ప్రజలకి మరి ముఖ్యంగా పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల రైతులకు అన్యాయం జరుగుతుంది అని వాదించారు.ఈ ప్రాంత రైతులు ఇప్పటికే ఖమ్మం జిల్లా చుట్టుపక్కల ఉన్న జాతీయ రహదారులు 365ఏ 365 బి మరియు నాగపూర్ అమరావతి గ్రీన్ఫీల్డ్ హైవే సీతారామ లెఫ్ట్ కెనాల్ భక్త రామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ లాంటి ప్రాజెక్టులకు తమ భూమిని దారా దత్తం చేశారు.డోర్నకల్ టు విజయవాడ 3వ రైల్వే లైన్ కూడా ప్రారంభమైంది. దీనికి తోడుగా డోర్నకల్ టు మిర్యాలగూడ వయా పాపటపల్లి రైల్వే లైన్ అవసరం ఇంతవరకు ఉపయోగపడుతుంది అని సమీక్షించాల్సిందిగా కోరారు. ఈ రైల్వే లైన్ వల్ల పేద మధ్యతరగతి సన్నకారు రైతులు తమ భూమిని కోల్పోవడం తప్ప గొప్పగా ప్రయోజనం లేదని ప్రజలు భావిస్తున్నారు.ఈ ప్రతిపాదిత రైల్వే లైన్ అవసరం ఉన్న డోర్నకల్,మన్నెగూడెం,దఅబ్బాయి పాలెం,మరిపెడ మోతే ద్వారా విష్ణుపురం అనగా మిర్యాలగూడెం వరకు రైల్వే లైన్ వేయాలని రఘురామిరెడ్డి గట్టిగా ప్రతిపాదించారు.ఈ ప్రతిపాదనకి వరంగల్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు కూడా మద్దతు తెలిపారు. రఘురాం రెడ్డి తమ ఈ ప్రతిపాదానను సంబంధిత అధికారులతో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి కూడా తెలియజేసి ఖమ్మం జిల్లా ప్రత్యేకంగా పాలేరు రైతులని కాపాడాల్సిందిగా కోరారు.ఈ ప్రతిపాదిత రైల్వే లైను అవసరమైన డోర్నకల్, మరిపెడ, మోతే నుండి విష్ణుపురం వరకు నిర్మించాలని ప్రతిపాదించారు.ఈ కొత్త ప్రతిపాదిత రైల్వే లైన్ వరంగల్ మరియు సూర్యాపేట నల్గొండ జిల్లా వాసులకి ఎంతో ఉపయోగపడుతూ ప్రభుత్వానికి అనగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ల్యాండ్ ఎక్విజేషన్